నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 75 బుధవారం, డిసెంబర్ 10, 2025 , పేజీలు - 12 వెల : 2/-

**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## తెలంగాణ మట్టిలోనే
# గొప్ప చైతన్యం

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం**

**పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం**

**విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం**

**ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**




**హైదరాబాద్,డిసెంబర్9 :** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు మిగతా2లో...

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు
# పెట్టుబడి

**మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన**

**ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ**

**స్వాగతించిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,డిసెంబర్9 :** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారత దేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల మిగతా2లో...



## 'సర్'ను అడ్డుకుంటే
# మా దృష్టికి తెండి..

**- ఉత్తర్వులిస్తామన్న 'సుప్రీం..!**

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** పశ్చిమ బెంగాల్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్వోలకు వస్తున్న బెదిరింపులపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఓ కేసు విచారణ సమయంలో ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. మిగతా2లో...

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు


2లో

## ఇండిగోకు
# కేంద్రం గట్టి షాక్

**● ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత**

**● పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు**

**● ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో**



**న్యూఢిల్లీ,డిసెంబర్9 :** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవుతుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు మిగతా2లో...

## ఐటీ, మౌలిక సదుపాయాలకు
# మద్దతివ్వండి

**- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్**

**- విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన**



**అమరావతి,డిసెంబర్9 :** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం మిగతా2లో...

## భారీగా ఉద్యోగాల
# కల్పనే లక్ష్యం

**● అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం ● 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి ● ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి ● తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్,డిసెంబర్9 :** భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. మిగతా2లో...




## స్కూళ్లకు 6 రోజుల సెలవు

**- ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం**

**హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు మిగతా2లో...



## కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

**హైదరాబాద్,డిసెంబర్9 :** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మిగతా2లో...

## తెలంగాణ రాష్ట్రం
# ఇచ్చిన రోజు

**సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు**

**వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ**



**హైదరాబాద్, డిసెంబర్9 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం మిగతా2లో...

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుది ద్దుకుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది.

2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతుకు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టు బడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు ప్రక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరే ట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు.2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

# స్కూళ్లకు 6 రోజుల సెలవు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందర్భంగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# తెలంగాణలో చలి పంజా..

- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,డిసెంబర్9:**తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ,డిసెంబర్9 :** ఒక ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ మంగళవారం కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేశారు. సోనియా గాంధీకి 1983లో భారత పౌరసత్వం లభించిందని..కానీ 1980లో ఢిల్లీలో ఆమె ఓటర్‌గా నమోదయ్యారని.. ఆమె మోసానికి, ఫోర్జరీకి పాల్పడ్డారని వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని జడ్జి ఈ నోటీసులను జారీ చేశారు.

# 'సర్'ను అడ్డుకుంటే మా దృష్టికి తెండి..

(మొదటి పేజీ తరువాయి)

'పరిస్థితి మరింత దిగజారితే.. పోలీసులను మోహరించడం తప్ప వేరే మార్గం ఉండదు' అని సుప్రీం వ్యాఖ్యానించింది. బూత్ లెవల్, ఇతర అధికారులను బెదిరించడం లాంటి సమస్యను పరిష్కరిం చేందుకు తమకు అన్ని రాజ్యాంగం పరంగా అన్ని అధికారాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది.సుప్రీంకోర్టు స్పందిస్తూ.. 'దీన్ని పరిష్కరించాలని, లేకపోతే ఈ పరిస్థితులు అరాచకానికి దారి తీయొచ్చు' అని పేర్కొంది.ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రివిజన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఈసీ సోమవారం ఐదుగురు సీనియర్ అధికారు లను స్పెషల్ రోల్ అబ్జర్వర్లుగా నియమించింది.పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకు న్నట్లుగా ఈసీ పేర్కొంది. రక్షణ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ కుమార్ రవి కాంత్ సింగ్‌ను ప్రెసిడెన్సీ డివిజన్‌కు ఎస్ఆర్‌వోగా నియమించింది. హోం మంత్రిత్వ శాఖకు చెందిన నీరజ్ కుమార్ బన్సోద్‌ను మెదినీపూర్ డివిజన్‌కు, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కృష్ణ కుమార్ నిరాలాకు బుర్ద్వాన్ డివిజన్ బాధ్యతలు అప్పగించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నవంబర్ 4న ప్రారంభం కాగా.. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 14న ప్రకటించనున్నారు.

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై ద ృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు.

# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్లు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పం దం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచం లోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది.

# కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష దేశారు. కేసీఆర్ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా?. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా?. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం. దీక్ష లేకపోతే తెలంగాణ ప్రకటనే రాదు. ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, దీక్ష ఫలితం. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం. రాజీనామాలు చేయాలంటే జీరాక్స్‌లు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రైఫిల్ పట్టుకున్న వ్యక్తి రేవంత్. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు.ఈ రోజు తెలంగాణ తల్లిని మారుస్తున్నారు. రేవంత్ సృష్టించిన తల్లిని పెడుతున్నారు. తెలంగాన ఉద్యమంలో పుట్టిన తల్లిని మార్చే హక్కు రేవంత్‌కు లేదు.రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. హైదరాబాద్‌కు ట్రంప్ రోడ్డు అని పేరు పెడుతాడంటా. తెలుగు పిల్లలను జైల్లలో వేసినందు ట్రంప్ పేరు పెడతావా?. మన దేశాన్ని ఇబ్బంది పెట్టి వ్యాపార సంస్థలు మూతపడి, పిల్లల ఉద్యోగాలు ఊడగొట్టినందుకు ట్రంప్ పేరు పెడుతావా?. హైదరాబాద్ పిల్లలు ఉద్యోగాలు రాక అమెరికాలో నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు ట్రంప్ ఫీజులు పెంచారు.

# బిఆర్ఎస్ సంబరాలు..





**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టి పోరాడిన కేసీఆర్ దీక్ష విజయవంతమైన డిసెంబర్ 9ను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విశేషంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. తెలంగాణా తల్లి కరుణ కటాక్షాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పాలాభిషేకం అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏకతా, సంకల్ప సూచకంగా పింక్ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేశారు.కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, టౌన్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రతిని ధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజ య వంతం చేశారు. ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిగాయి.

# విజయ్ దివస్ వేడుకలు





**చర్చ :- కరీంనగర్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశానుసారం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో విజయ్ దివస్‌వేడుకలను నేడు తెలంగాణ చౌక్ లో నిరవించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు హాజరై తెలంగాణ తల్లిచిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గులాబీ రంగుకల గాలి బుడగలను గాలి లోకి వదిలారు. అనంతరం కోర్టు చౌరస్తా లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా 79 వ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియమ్మదే
- ఎమ్మెల్యే మట్ట రాగమయి





**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి కేకును కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూతెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణను ఏర్పాటు చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ నాయుకులు,యూత్ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు: నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్

- ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలుబీ మద్యం దుకాణాలు మూసివేత

**చర్చ :- బ్యూరో కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే చొప్పదండి, గంగాధర, రామడుగు, కరీంనగర్ రూరల్, మరియు కొత్తపల్లి అనే ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటలవరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.

**నిషేధాజ్ఞల అమలు:** ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.

**మద్యం దుకాణాలు బంద్:** ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.

**పోలింగ్ వివరాలు:** పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

**ఓట్ల లెక్కింపు:** పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత సీపీ గౌస్ ఆలం

**చర్చ:- బ్యూరో కరీంనగర్ :**

- పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19% సున్నితమైన పోలింగ్ కేంద్రాలుబీ అదనపు బలగాల మోహరింపు
- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**పటిష్ట భద్రతా ప్రణాళిక**

- **సున్నితమైన కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని సున్నితమైన/సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించారు. ఈ కేంద్రాలు కమిషనరేట్ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 19 శాతం వరకు ఉన్నాయని సీపీ తెలిపారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) ఒక రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.




ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

- **క్లస్టర్ పెట్రోలింగ్:** కమిషనరేట్ పరిధిని మొత్తం 104 క్లస్టర్‌లుగా విభజించారు. ఎన్నికలు ప్రారంభం నాటి నుండి ఈ క్లస్టర్లలో ప్రివెంటివ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి సిబ్బందిని కేటాయించారు.
- **రాత్రి గస్తీ:** ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం జరిగే పెట్రోలింగ్‌తో పాటు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను అదనంగా రాత్రి గస్తీ కోసం కేటాయించారు.

**ఫ్లాగ్ మార్చ్‌లు అవగాహన**

శాంతి భద్రతలు, విశ్వాసాన్ని పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ మార్చ్‌లలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు.

**ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలు**

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు



నమోదైన అక్రమ మద్యం కేసులు 132
స్వాధీనం చేసుకున్న మద్యం విలువ 10,71,150 (మొత్తం 1447.7 లీటర్లు)ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు 06
నగదు స్వాధీనం 1,00,000/- (నగునూరు రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడింది)ఏకగ్రీవమైనవి 05 సర్పంచులు, 387 వార్డు సభ్యులు

**బుక్‌లెట్ విడుదల, రౌడీ షీటర్లపై చర్యలు**

ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి వివరాలు పొందుపరిచిన ఒక చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అధికారులందరికీ అందజేశారు.

- **రౌడీ షీటర్లు:** శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.

ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

- కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం



**చర్చ:- కరీంనగర్ :** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు లేదా పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు, కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు లేదా హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్ష చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ గౌష్ ఆలం అధికారులను గట్టిగా ఆదేశించారు.
కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన పలువురిపై ఆయా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నామని సీపీ తెలిపారు

- చర్చిలో ప్రచారం: సర్పంచ్ అభ్యర్థిపై కేసు నమోదు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మతపరమైన ప్రదేశంలో ప్రచారం నిర్వహించినందుకు గాను ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థిపై కేసు నమోదైంది. గంగాధర మండలం, గంగాధర గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గంగాధర తహసీల్దార్ మరియు ఎంసీసీ నోడల్ ఆఫీసర్ అయిన అంబాటి రజిత ఫిర్యాదు మేరకు 07-12-2025న కేసు నమోదు చేశారు.
గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేస్తున్న అభ్యర్థి చిరుత మంగ (భర్త: రమేష్), చర్చిలో సమావేశం నిర్వహించి, తన గుర్తు 'ఉంగరం' చూపిస్తూ ఓట్లు అభ్యర్థించడం ద్వారా ఆరాధనా స్థలాల వద్ద ప్రచారం చేయరాదనే నియమాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. నిందితురాలిపై తదుపరి చర్యల నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- ఎన్నికల కరపత్రంలో పేరు దుర్వినియోగం: వార్డు అభ్యర్థిపై కేసు


ఎన్నికల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రంలో, ఒక వ్యక్తి అనుమతి లేకుండా అతని పేరును 'ప్రచురణ కర్త' గా ముద్రించినందుకు గాను ఒక వార్డు అభ్యర్థిపై కేసు నమోదైంది. రామడుగు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన పూరెళ్ల మధుకర్ ఫిర్యాదు మేరకు 06-12-2025న కేసు నమోదు చేశారు.
?8వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి సైళ్ల బీరయ్య (40 సం॥) తన ఎన్నికల కరపత్రాల్లో ఫిర్యాదుదారు అనుమతి లేకుండా అతని పేరును ప్రచురించి, వాటిని గ్రామంలో పంపిణీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
భారీగా అక్రమ మద్యం పట్టివేత: సర్పంచ్ అభ్యర్థి భర్త సహా ఇద్దపై కేసు నమోదుస్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న భారీ అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చొప్పదండి మండలంలోని అర్నకొండ గ్రామం శివారులో 08-12-2025న సాయంత్రం 6:00 గంటలకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తమ్మిడి కనకరాజు మరియు గోల్కొండ మధుకర్ మోటార్ సైకిల్‌పై తరలి స్తున్న మద్యాన్ని పట్టుకున్నారు.పట్టుబడిన కనకరాజు భార్య అర్నకొండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్నికల్లో గెలవడం కోసం ఓటర్లకు పంపిణీ చేయడానికి ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.వారి వద్ద నుండి రూ. 49,920/- విలువ చేసే రాయల్ స్టాగ్, ఎం.సి. విస్కీ, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 43.560 లీటర్ల మద్యాన్ని, మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

- నకిలీ బ్యాలెట్ పత్రాల పంపిణీ: సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ నకిలీ నమూనా బ్యాలెట్ పత్రాలను ముద్రించి పంపిణీ చేసినందుకు గాను, సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు నమోదైంది. మానకొండూరు మండలం, చెంజర్ల గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు 08-12-2025న కేసు నమోదు చేశారు.
కత్తెర గుర్తుకు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గడ్డి రేణుక గడ్డి గణేష్ ఆదిత్య పాటు కరీంనగర్‌లోని లక్ష్మి సాయి ప్రింటర్స్ యజమాని నకిలీ బ్యాలెట్ పత్రాలను ముద్రించారు.
వారు ఉద్దేశపూర్వకంగా ఫుట్‌బాల్ గుర్తు అభ్యర్థి (గోల్లేన కనుకవ్వ) సీరియల్ నంబర్‌ను తప్పుగా ముద్రించి, స్థానంలో సరైన సీరియల్ నంబర్‌ను ఉంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు
ఓటర్లకు మద్యం పంపిణీ: వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిపై కేసు నమోదుస్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీ చేస్తున్న వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిని కరీంనగర్ పోలీసులు పట్టుకున్నారు.
08-12-2025న రాత్రి 8:00 గంటలకు చెర్లభూత్‌కూర్ గ్రామంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించారు. వార్డు నెం.2 అభ్యర్థి జాడ అంజయ్య (40) మరియు అతని స్నేహితుడు చిట్కూరి మల్లేష్ (38) ఓటర్లకు మద్యం బాటిళ్లను పంచుతుండగా పట్టుబడ్డారు.వారి వద్ద నుండి రాయల్ ఛాలెంజ్, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 8 మద్యం బాటిళ్లు (3.750 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ సుమారు 4,125/-లిగా ఉంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లకు ఓటు వేస్తే గ్రామ అభివృద్ధిని వ్యతిరేకించినట్టే..

- గ్రామాల అభివృద్ధి పట్ల ఆ పార్టీలకు చిత్తశుద్ధి లేదు...
- గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం...





**చర్చ :- కరీంనగర్ :** బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు తూముల వెంకట్ రావు పార్టీలో చేరిక సందర్భంగాబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలుగత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి గాని గ్రామ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని , ఆ రెండు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేస్తే గ్రామ అభివృద్ధిని వ్యతిరేకించినట్లేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి హుజురాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు రాముల కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు , సిర్సపల్లి గ్రామ వాస్తవ్యులు తూముల వెంకట్ రావు మంగళవారం రోజున కమలం గూటికి చేరారు. వెంకట్రావు చేరిక కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రావుకు కాషాయ కండువా కప్పి , పార్టీలోకి ఆహ్వానించి గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడం దండగన్నారు. ఆ పార్టీ ర అధికారంలో ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు లేకుండా గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తుందన్నారు. బిఆర్ఎస్ కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి కోసం ఎన్నికల్లో అభ్యర్థులను పోటీ చేయిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందని , ఆ పార్టీ మునిగిపోయే నావ లాంటిదన్నారు . ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలందరినీ దారుణంగా మోసం చేసిందన్నారు. ప్రధానంగా వంద రోజుల్లో ఆరూ గ్యారంటీలని , ఏ ఒక్క గ్యారెంటీను కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రెండేళ్లుగా గ్రామపంచాయతీ లకు ఎన్నికలు నిర్వహించకుండా , గ్రామాలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా నేడు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు వెళ్ళింది తప్ప, గ్రామాల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న మోసానికి జరగబోయే ఎన్నికల్లో గ్రామీణ ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. బిజెపి లో చేరిన తూముల వెంకట్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమం , అభివృద్ధి తనను పార్టీ వైపు ఆకర్షితుడిని చేశాయని, అందుకే పార్టీలో జాయిన్ కావడం జరిగిందన్నారు.సిర్సపల్లి గ్రామంలో పార్టీ బలోపేతం కోసం పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇనకొండ తిరుపతి రెడ్డి, బీజేవైయం రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు, సిర్సపల్లి బూత్ అధ్యక్షులు ఎడవెల్లి మల్లా రెడ్డిపంచాయతీ ఎలక్షన్ మండల ఇంచార్జీ అల్లి శివ చంద్ర గిరి, మండల నాయకులు రావుల పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఎన్జీవో సర్వసభ్య సమావేశం



చర్చ:- హుస్నాబాద్:- చలో కాకతీయ యూనివర్సిటీ హనుమకొండ ఈ నెల డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయమానవహక్కుల దినోత్సవంపురస్కరించుకొని, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి మానవుడికి సహజంగా లభించే మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడానికి హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో, తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ , రెండు తెలుగు రాష్ట్రాల నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా, కె.పట్టాభి రామారావు, ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పోలీస్ కమిషనర్ వరంగల్ ,శ్రీ చంద్ర కుమార్, న్యాయమూర్తి ఏ.పీ హైకోర్టు, డాక్టర్ మాడబుషి శ్రీధర్ గారు, సమాచార హక్కు చట్టం మాజీ జాతీయ కమిషనర్ , శ్రీమతి పసునూరి అమరవేణి, ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ ,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి గారు, పొలిటికల్అనాలిస్టు వి. ప్రకాష్ గారు, ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో వ్యవస్థాపకుడు. జాతీయ చైర్మన్ ఐలేని శ్రీనివాస్ రావు,ఈ కార్యక్ర మంలోపా ల్గొంటారు, సభను విజయవంతం చేయడానికి సిద్ధిపేటజిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరచారి, ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కట్కోజ్వాల భూశంకర్, కోఆర్డినేటర్ వరయోగుల వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ ఇల్లెందుల తిరుపతి,కన్వీనర్ సొల్లేటి ఆంజనేయులు, సోషల్ మీడియాకన్వీనర్ జాల శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గం ఎదులాపురం నవీన్, ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని హరిబాబు, కోఆర్డినేటర్ గడిపె సంపత్, పట్టణ, మహిళ అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు ఆషాడం శ్రీనివాస్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగ ఆంజనేయులు, కోహెడమండల అధ్యక్షులు ఆర్ కిషోర్, కన్వీనర్ చొప్పరి సంపత్,అక్కన్నపెల్లి మహేష్, వివిధ జిల్లాల, మండల నుండి పదాధికారులు, ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు , కాకతీయ యూనివర్సిటీలో జరగబోయే కార్యక్రమంలో తదితరులు పాల్గొంటారాని ఈరోజు హుస్నాబాద్ లో జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట. భూ శంకరాచారి తెలిపారు.

# కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచులుగా గెలిపించండి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

చర్చ :- కరీంనగర్ :గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఎలుక రాజును సర్పంచుగా గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పుడూ పాత వారికే కాకుండా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చే యువకులకు అవకాశం ఇవ్వాలన్నారు. రాజును గెలిపిస్తే రేణికుంట సమగ్ర అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.6 లక్షలతో ఓపెన్ బావి నిర్మించామని, రూ.5.60 లక్షలతో స్కూల్ కాంపౌండ్ వాల్, రూ. 4 లక్షలతో వంట గది, రూ.3 లక్షలతో హైస్కూల్ ప్రత్యేక మరమ్మతులు చేయించామని, రూ. 50వేలతో హైస్కూల్ కు క్రీడా సామాగ్రి అందజేశామన్నారు. అంతే కాకుండా దాదాపు 30 లక్షలతో





గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్లు నిర్మించామని, లక్షా 50వేలతో మంచినీటి పైప్ లైన్ వేశామన్నారు. అలాగే 19 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కార్డుల్లో అదనపు పేర్లు చేర్పించిడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద 43 ఇండ్లు మంజూరు చేయగా, 36 ఇండ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్టు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు,గోపు మల్లారెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని సంపత్ కుమార్, బోనాల కరుణాకర్, వార్డు అభ్యర్థులు, నాయకులు తమ్మనవేణి స్వప్న,కుంబం లక్ష్మి, బి.రాజమణి, బామండ్ల సంపత్, బి. కవిత, జె.సునీల్ రెడ్డి, ఎలుక మహేశ్, బి.తిరుపతి, కుంబం అశోక్, ల్యాగల మల్లారెడ్డి,పోతుగంటి భారతి, పూదరి విజయ, బోయిని రేణుక, నరహరి గోపాల్ రెడ్డి, ఎలుక శ్రీధర్, కోడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న స్థానిక ఎన్నికల అభ్యర్థులు

- సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు.
- ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు.
- కేటాయించిన గుర్తులతో ప్రచారం వీడియోలు, ఫోటోలు షురూ.

అశ్వారావుపేట :పంచాయతీ పోరు పల్లెలలో హీటెక్కుతోంది. గ్రామాలలో పదవులు దక్కించుకుని వారి జెండా ఎగరేసేందుకు అభ్యర్థులు ఎవ్వరికి వారు తమ వ్యూహాలకు సిద్ధం చేసుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలంటే అందరి దృష్టి ఆ సర్పంచి కుర్చీపైనే ఉంటుంది. ఆ ఒక్క కుర్చీని దక్కించుకుంటే చాలు, గ్రామంపై జెండా పాతినట్లేనని భావించి ఈ ఎన్నికలను పలువురు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువమంది ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. గ్రామ స్థాయి నుంచే రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశంతో పలువురు సర్పంచ్ గా పోటీ చేయాలని చూస్తున్నారు. దీంతో వారు తమదైన హామీలు, మేనిఫెస్టోలతో ముందుకు వస్తున్నారు. తమను గెలిపిస్తే పలు పథకాలు అమలు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అందులో కొన్ని చెయ్యగలిగినవి అయితే కొన్ని అసాధ్యమనే చెప్పుకోవాలి ఆస్థాయిలో హామీలు ఇస్తున్న పరిస్థితి పల్లెల్లో నెలకొంది. అభ్యర్థులు ఇస్తున్న హామీలు నెరవేరేనా అనేది అర్థం కాని పరిస్థితి కాని ఎవ్వరికి వారు తమదైనా శైలిలో ప్రచారం చేసుకుంటున్న స్థానిక ఎన్నికలపై చర్చ ప్రత్యేక కథనం.అశ్వారావుపేట నియో జకవర్గ వ్యాప్తంగా 101 పంచాయతీల్లో రెండవ విడతలో డిసెంబర్ 14 న పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న విషయం అదే రోజు పాలకవర్గం ఏర్పాటు అందరికి తెలిసిందే. దీనికో




సం పోటీ చేసే అభ్యర్థులు వారివారి వ్యూహాలు సిద్ధం చేసుకు ంటున్నారు. ఒకవైపు ఆశావహులు గెలుపుకొరకు వ్యూహాలపై తమలోతాము పథకాలను తయారు చేసుకుం టున్నారు. అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించడంతో పోలింగ్ కు కేవలం కొద్ది రోజుల సమయం మాత్రమే ఉండటంతో అభ్యర్థులు నాయకులు అందరు కూడా తర్జనభర్జన పడుతున్నారు.గ్రామ పంచాయతీ పోరు రసవత్తరంగా మారింది. సోషల్ మీడి యా వేదికగా అభ్యర్థులు వారి మద్దతుదారులు సాధారణ ఎన్నికలకు దీటుగా హామీలు గుప్పిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన పోటీదారులైతే ఏకంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లతో విస్తృత ప్రచారం చేస్తుండడంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల హడావుడి కనిపిస్తున్నది.ఎలా చూసుకున్నా ప్రతి పంచాయతీ పరిధిలో సుమారు వెయ్యి నుంచి ఐదు వేల వరకు ఓటర్లు ఉంటారు. ప్రతి అభ్యర్థి ప్రతి ఓటరును కలిసి తమ గుర్తును పరిచయం చేసి, ఓటు అభ్యర్థించడానికి ఉన్న సమయం చాలా తక్కువ కావడంతో ఎటూ సరిపోదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రచారం చేయడం కత్తి మీద సాములా మారిందని అభ్యర్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గెలుపు కోసం కొందరు అభ్యర్థులు హామీలవర్షం కురిపిస్తున్నారు. రాజకీయ జీవితంలో వార్డు మరియు సర్పంచ్ పదవి అనేది మొదటి అడుగు కావడంతో ఈ అవకాశాన్ని వదులుకోకూడదని అభ్యర్థులు గెలుపు కోసం తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవ్వరికి వారు తమదైనా శైలిలో ఇష్టం వచ్చినట్టు హామీలు ఇచ్చేస్తున్నారు. కొందరు ఐతే ఏకంగా సోషల్ మీడియా వేదికగా అది చేస్తాం ఇది చేస్తాం అని సందేశాలు పంపడంతో అధికాస్తా సోషల్ మీడియాలో అభ్యర్థుల హామీలుగా వైరలైపోతున్నాయి.ఎన్నికల సందర్భంగా ప్రచారంలో అభ్యర్డులు కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఆన్లైన్ వేదికగా చేసుకుంటూ ఫేస్బుక్, వాట్సాప్ లలో తమ కేటాయించే గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు అందరూ సర్పంచ్ అయిన వార్డు అయిన వారు తమ పోస్టర్లు, డోర్ పోస్టర్లు, గుర్తులతో కూడిన స్లిప్పులను మాత్రమే ఉపయోగించి ఇంటింటికి వెళ్లి పాంప్లేట్లు పంచుతూ ఓటు వెయ్యండి అని ప్రచారం చేసుకునే పరిస్థితి ఉండేది నేడు టెక్నాలజీ ప్రభావంతో పైసా ఖర్చు లేకుండా సోషల్ మీడియా మధ్యమాలను ఉపయోగించుకుంటూ ప్రచారానికి ఆయుధాలుగా మార్చు కుంటున్నారు. రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా జరిగే ఎన్నికలు కావడంతో కేవలం పార్టీ కండువాలతో, తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లకు చెప్పాల్సి ఉంటుంది. అశ్వారావుపేట నియోజకవర్గంలో డీసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉండటంతో, అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెట్టేస్తున్నారు. ఎలాగైనా గెలుపు సాధించాలనే కసితో రాత్రింబవాళ్ళు అలుపు లేకుండా పట్టు కోసం అభ్యర్థులు అందరూ ఎవ్వరికి వారు ప్రయత్నాలు చేసేస్తున్నారు. గెలుపు ఎవ్వరిని వరిస్తుందో వేచి చూడాలి.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్
- ఒక్కసారి ఎలక్షన్ కేసులలో ఇరుక్కుంటే వచ్చే ప్రతి ఎలక్షన్ లలో ఇబ్బందులు తప్పవు

చర్చ ములకలపల్లి :ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన చేస్తే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఎలక్షన్ కేసులలో ఇరుక్కుంటే వచ్చే ప్రతి ఎలక్షన్ లలో ఇబ్బంది పడతారని డిఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని జగన్నాధపురం ఐస్కూల్ లో ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం దాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఎలక్షన్ ప్రచారం ది,12 వ తారీఖు సాయంత్రం,5 గంటలవరకు,ఎలక్షన్ ఉదయం,7 గంటల నుంచి మధ్యాహ్నం,1 గంటకు ముగుస్తుందని తెలిపారు. అనంతరం ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ
ఎన్నికల నియమావళి లో అందరితో గౌరవంగా మెలగాలని అధికారులకు సహకరించాలిని కోరారు. అభ్యర్థులు కార్యకర్తలు ఇతరుల గురించి తప్పుగా ప్రచారం చేసినా, వాట్సాప్, ఇతర సోషల్ మీడియాలలో తప్పుడు పోస్టులు పెట్టినా, అందరూ ఒక్కచోటే గుమ్మిగూడి వ్యవహారాలు చేసినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలక్షన్లు కోసం బంధువులను, దగ్గర వాళ్లని చిన్న చిన్న గొడవలతో దూరం చేసుకోవద్దని కోరారు. తెలిసి తెలియని తప్పులు చేసి కేసులలో ఇరుక్కోవద్దని వివరించారు. అనంతరం ఐ స్కూల్ హెచ్ ఎం వెంకటనర్సమ్మ మాట్లాడుతూ రజికియంగా స్నేహభావంతో ఉన్న జగన్నాధపురం గ్రామస్తులు సక్రమంగా ఎన్నికలు జరుపుకోవాలన్నారు. డబ్బుకి ఎటువంటి ఇబ్బందులకు లొంగకుండా ఓటుహక్కును వినియేగించుకోవాలని కోరారు.





# సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు



చర్చ:- హుస్నాబాద్: మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ శ్రీమతి శ్రీ సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మహమ్మదాపూర్ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మాజీ ఉపసర్పంచ్ జిల్లెల తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల సమ్మరాజు, నాయకులు బొల్లితిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్యలు మాట్లాడుతూ ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ తో సహా, పది వార్డు మెంబర్స్ స్థానాలు అత్యధిక మెజార్టీతో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు బంక చందు, మహమ్మదాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సంగ శ్రీధర్,ఓయూ జెఏసి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, ఇన్చార్జి బొంగోని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ శ్రీధర్, నాయకులు పూదరి శ్రీనివాస్, వల్లపు రాజు, పున్నసది, ముప్పిడి రాజిరెడ్డి, మామిడి తిరుపతి, మెరుగు వెంకటయ్య, దుద్దెడ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



చర్చ కొత్తగూడెం : సమిష్టి కృషితో నియోజకవర్గంలో సిపిఐ, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని మరింత ముందుకు తీసుకుపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతి సర్పంచి, వార్డు అభ్యర్థులు, ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సర్పంచి అభ్యర్థిని పోలుబోయిన సౌజన్యకు పార్టీ కండువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా శ్రీనగర్ ప్రాంతానికి చెందిన పోలుబోయిన సంపత్, పాయం మాధవి, నగేష్, రవి, సురేందర్, సరళ, నరేందర్ తదితరులకు ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరిగిన అభివృద్దే సిపిఐ అభ్యర్థులకు బలమని, జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయాన్ని సులభతరం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకోసం అనునిత్యం శ్రమించే సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అభివృద్ధి, సమస్యల పరిస్కారానికి బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లపోతు సాయి, లగడపాటి రమేష్ చాంద్, వెంకటేశ్వర్లు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించి మోసం చేసిన వ్యక్తికి జైలుశిక్ష



చర్చ:- అశ్వారావుపేట :ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి వేరొక పెళ్లి చేసుకొని మోసం చేసిన వ్యక్తికి రెండున్నర ఏళ్ల జైలు శిక్ష విధించింది దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టేట్ వివరలోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మ ండలం బండారిగుంపు గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి తీరా ఆ యువతిని కాకుండా వేరొక యువతిని పెళ్లి చేసుకొని అన్యాయం చేశాడని దమ్మపేట మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన యువకుడి తల్లిదండ్రులైన పొట్ట కృష్ణార్జునరావు మరియు తల్లి సలీమాలపై యువతి దమ్మపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు 2017 సంవత్సరంలో కేసు నమోదు కాగా, విచారణ అనంతరం దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ %దీ%.భవాని రాణి తీర్పు వెల్లడిస్తూ నిందితుడు పొట్టా కృష్ణార్జునరావ్ కి రెండున్నర సంవత్సరాల సాధారణ జైలుశిక్ష మరియు మూడు వేలు రూపాయల జరిమానా, అలాగే అతని తల్లి సలీమాకు వెయ్యి రూపా యల జరిమానా విధించడం జరిగింది. యువత ప్రేమ పేరుతో జీవీతాలను బలి చేసుకోవద్దని నమ్మి మోసపోవడం వలన కుటుంబం రోడ్డున పడాల్సివస్తుందని మెజిస్ట్రేట్ భవాని రాణి అన్నారు.

# ఆంధ్రా తెలంగాణా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు




చర్చ:- అశ్వారావుపేట :స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ చూసిన డబ్బు మద్యం అక్రమ రవాణా చేయడం పరిపాటే అలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీస్ గట్టి బంధోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది వివరాల్లోకి వెళితే భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ఆంధ్రా తెలంగాణా సరిహద్దు కావడంతో అంతర్ రాష్ట్రీయ సరిహద్దు వద్ద పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. అంధ్రా ప్రాంతం నుండి తెలంగాణా రాష్ట్రంలోకి వస్తున్న అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు చేస్తున్నారు. కార్లు లారీలు బస్సులు అన్ని వాహనాల్లోను బ్యాగులను మనుషలను తనిఖీలు చేస్తూ వాహనాలు ఎక్కడ నుంచి ఎక్కడికి వెళుతున్నాయో వివరాలను నమోదు చేస్తున్నారు. సరిహద్దులో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్ ని పరిశీలించిన సిఐ నాగరాజు రెడ్డి రికార్డులు పరిశీలించి ఎక్కడ కూడా ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అదేశించారు.
ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని స్థానిక ఎన్నికల కారణంగా ప్రయాణ సమయంలో ఎవ్వరైనా 50 వేలకు మించి నగదు తీసుకువెళ్తుంటే కచ్చితంగా ఆధారాలు చూపించాలని, లేదంటే నగదును సీజ్ చేస్తామని సీఐ నాగరాజు అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళి అనుసరించి ఆంక్షలు ఉంటాయని, అందరూ సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయితీ ఎలక్షన్ లో డ్యూటీ పడ్డ ఉద్యోగ-ఉపాధ్యాయులకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి- ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ (టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు)



చర్చ, కొత్తగూడెం :ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజి.టిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో నిర్వహిస్తున్న పంచాయితీ ఎలక్షన్ లు మూడు విడతలలలో జరుగుతుందని చెప్పారు. ఈ మూడు విడతలలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని అన్నారు. మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తారీకున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు. కంటిన్యూ గా త్రీ ఫేజ్ ఎలక్షన్ అది కూడా రోజు విడిచి రోజు ఉండడం వలన ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యి అలసిపోయే అవకాశం ఉందని అన్నారు.ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాద్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు.ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి వర్ణనాతీతం అని అన్నారు. మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు అనగా 12,15 తారీకులలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్)రాష్ట్ర శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని ఈ డిమాండ్ న్యాయమైన డిమాండ్ అని చెప్పుకొచ్చారు.

## సిపిఐకి రెండు సర్పంచి స్థానాలు ఏకగ్రీవం

- 2 ఇంక్లైన్ సర్పంచిగా గురులోత్ అరుణ
- అనిశెట్టిపల్లి సర్పంచిగా కొర్సా వీరబాబు ఏకగ్రీవం






చర్చ కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచి స్థానంతో పాటు లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామ పంచాయతి సర్పంచి స్థానంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఏకగ్రీవమయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఈ రెండు పంచాయతీల్లో ప్రత్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో రెండు సర్పంచి స్తనాలు సిపిఐ కైవసం చేసుకుంది. 2 ఇంక్లైన్ గ్రామపంచాయతి నుంచి గుగులోత్ అరుణ, అనిశెట్టిపల్లి గ్రామపంచాయతి నుంచి కొర్సా వీరబాబు సర్పంచులుగా ఎన్నికయ్యారు. 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలోని 8 వార్డు సభ్యులు సైతం సిపిఐకి ఏకగ్రీవమయ్యాయి. వీరికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, సింగల్ విండో చైర్మన్ బొల్లిశెట్టి శివయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, బంక చందు,మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ,రాజు, శ్రీనివాస్ గౌడ్,భూక్య సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు కృష్ణస్వామి ,ఆయిత శ్రీధర్,బిక్య నాయక్, శ్రీనివాస్ గౌడ్, రాజయ్య, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తోటపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంక లక్ష్మీ చందు



చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బంక లక్ష్మీ చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బంక లక్ష్మీ భర్త హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ సహకారాలతో ఇప్పటివరకు తోటపల్లి గ్రామానికి అభివృద్ధి చేసిన పనులు 125 ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యాయని, గ్రామ ప్రజల కోసం 4 కోట్ల 52 లక్షల నిధులతో తోటపల్లి నుండి గుడిబండ (పుసవేర్ల పల్లె) వరకు తారు రోడ్డు, తోటపల్లి కి ఏటీసీ సెంటర్ రూ.45 కోట్ల 15 లక్షలు, ప్రతి వీధిలో రూ. 30 లక్షలతో సిసి రోడ్లు, గ్రామ యువత కోసం రూ.5 లక్షల తో ఓపెన్ జిమ్,అంగన్వాడీలో టాయిలెట్ గది,మురుగు లేని గ్రామంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, గ్రామంలోని చౌరస్తా వద్ద వద్ద ఎల్ఈడి లైట్లు,నీటి సమస్య ఉండకూడదని 8 నీటి నల్లాలు ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన బంకర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయిని పేదలకు చేరేలా చూస్తానని,పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ వచ్చేలా కృషి చేస్తానని, ఎలాంటి పక్షపాతం ఉండదని, ఊరి బడిని బాగు చేస్తానని,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తానని, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ సహకారాలతో తోటపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, నా మీద నమ్మకముతో ఏకగ్రీవం చేసినందుకుతోటపల్లి గ్రామ ప్రజలకు, నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయాల పర్యవేక్షణ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య



చర్చ కొత్తగూడెం :గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయాల పర్యవేక్షణ కోసం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల వ్యయ పరిమితులు, ఖర్చుల నమోదు విధానం, రోజువారీ ఖర్చుల వివరాలు ఎన్నికల అధికారులకు సమర్పించాల్సిన ప్రక్రియలపై అభ్యర్థులకు వివరంగా సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఏ విధమైన అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అప్రమత్తం చేశారు.సమావేశంలో స్థానిక ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా కార్యదర్శి, నీటిపారుదారుల శాఖ



చర్చ :- కరీంనగర్ :టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా కార్యదర్శి, నీటిపారుదారుల శాఖ సూపరింటెంట్ సంగేం లక్ష్మణరావు గారు నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హక్ కమిటీ కన్వీనర్గా నియమితులై పదవిని స్వీకరించిన సందర్భంగా, టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ దారం శ్రీనివాస్ రెడ్డి గారుమాట్లాడుతూ , “మా కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టే నాయకులు ఎదగడం టీఎన్జీవో సంఘానికి గర్వకారణంగా అభిప్రాయపడ్డారు. వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు గతంలో ఇరిగేషన్ శాఖ రాష్ట్ర అధ్యక్షులుగా చూపిన నాయకత్వం స్థానంలో, కరీంనగర్ జిల్లా కార్యదర్శి శ్రీ సంగేం లక్ష్మణరావు గారికి ఈ అవకాశం దక్కడం కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గౌరవంమని పేర్కొన్నారు. శ్రీ సంగేం లక్ష్మణరావు గారి క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన నిజాయితీ, కృషి వంటి లక్షణాలు ఆయనను ఈ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్గా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా టీఎన్జీవో శాఖ తరఫున అభిలషించారు.అలాగే, ఈ నియామకానికి కీలకంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ గారికి కరీంనగర్ జిల్లా టీఎన్జీవో సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. సంఘం అభివృద్ధిలో జిల్లా నాయకత్వం, ఉద్యోగుల ఐక్యత కీలకమని ఆయన అన్నారు. అంతేకాక, “కరీంనగర్ జిల్లా ఉద్యమ కారులకు, నాయకులకు పుట్టినిల్లు నాయకులను తయారు చేసే కర్మశాల లాంటిదని. ఇలాంటి నేల నుండి రాష్ట్ర స్థాయి నాయకులు వెలుగు చూడటం సహజంమని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శ్రీ దారం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి గేజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి టీఎన్జీవోల సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ మహిళా నాయకులు ఇరుమల్ల శారద సునీత నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి పోలు కిషన్ నాగరాజు
కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి కామ సతీష్ పటేల్ లవ కుమార్ వెలిచాలా శ్రీనివాసరావు కరుణాకర్ అజ్గార్ అలీ శంకర్ జగన్ గౌడ్ కమలాకర్ శంషుద్దీన్ నారాయణ పూర్ణచందర్ రాజయ్య విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## బూర్గంపహాడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, పలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలించిన సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలు, చెక్‌పోస్టులు, పంపిణీ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర రెడ్డి మంగళవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఎన్నికల విధానాలు, సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా పరిశీలకులు బూర్గంపహాడ్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామగ్రి, టోకెన్లు, బ్యాలెట్ బాక్సులు మరియు ఇతర వనరుల పంపిణీపై అక్కడి అధికారులు ఇచ్చిన వివరాలను ఆయన పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు సమయపాలనతో, శాస్త్రీయంగా, గందరగోళం లేకుండా చేపట్టాలని సూచించారు. మోరంపల్లి బంజార జడ్పీహెచ్ఎస్, పినపాకపట్టినగర్ జడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ప్రాథమిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, లైటింగ్ సౌకర్యాలను పరిశీలించి, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సంబంధిత ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు వినియోగదాయకమైన విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం కూడా పకడ్బందీగా ఉండాలని చెప్పారు. అనంతరం పరిశీలకులు మోరంపల్లి బంజార, అలాగే యెల్లందు క్రాస్ రోడ్ కొత్తగూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను సందర్శించారు. చెక్‌పోస్ట్‌లలో డ్యూటీలో ఉన్న అధికారులతో మాట్లాడి, ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా, డబ్బు పంపిణీ, మద్యం రవాణా వంటి నిబంధనలకు విరుద్ధమైన చర్యలను కట్టడి చేయడానికి ప్రతి వాహనాన్ని కచ్చితంగా మరియు పారదర్శకంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఏ వాహనం కూడా తనిఖీ లేకుండా పంపితే బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుందని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సంబంధిత మండల అధికారులతో పాటు పోలీస్ విభాగం, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం

- బీఆర్ఎస్ బిజెపి కనుమరుగు ఖాయం..
- గ్రానైట్ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు చీకటి దందా నిర్వహించారు..
- సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన గ్రామాలకు శ్రీరామరక్ష..
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే గెలుపు..
- కరీంనగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డగా తయారు చేస్తాం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు





చర్చ కరీంనగర్ :ఇకనుంచి సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపీటీసీ జెడ్పిటిసితో పాటు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన గ్రామాలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఇక కనుమరుగవుతాయని ఆరోపించారు. ఇక ఆయా పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బిఆర్ఎస్ బిజెపి దుకాణం బంద్ కాబోతుందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు కోట్లాది రూపాయల దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్లోని మైత్రి హోటల్ మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలిచాల రాజేంద్రరావు మాట్లాడారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ సుపరి పాలన అందిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక మహత్తర పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సన్నబియ్యం పంపిణీ రేషన్ కార్డులు అందజేత రైతు భరోసా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం ఆర్టీసీలు అద్దె బస్సు అద్దె బస్సుల ను అందించి వాటికి యజమానులుగా చేయడం గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం వంటి అనేక మహత్తరమైన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నారని రాజేందర్రావు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో 20 గ్రామాల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని తాను పర్యటించిన సమయంలో ఇదే విషయాన్ని ప్రజలు వెల్లడించారని తెలిపారు. బావు పేటను గత బిఆర్ఎస్ పాలకులు గ్రానైట్ పేరిట అడ్డగా మార్చుకొని కోట్లాది రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఇకపై అలాంటి ఆటలు సాగవని దోపిడీకి పాల్పడే వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. వారి తాట తీయడం ఖాయమని హెచ్చరించారు. కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలబడాలని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో బద్ది పెల్లి బహుదూరా న్పేటలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ గడ్డను కాంగ్రెస్ అడ్డగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ జెడ్పిటిసి ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం ఖాయమని కరీంనగర్ ను కాంగ్రెస్ అడ్డాగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో అన్ని గ్రామాలను సందర్శించానని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్పష్టం చేశారని రాజేందర్రావు తెలిపారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యధికంగా సర్పంచ్ స్థానాలను సాధించి తీరుతామని పేర్కొన్నారు.

## సంఘం బలోపేతానికి కార్యవర్గ సభ్యులు ప్రతిరోజు పని చేయాలి

- ఈగ వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు





చర్చ పాల్వంచ :తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, తిరందాస్ యాదగిరి రాష్ట్ర కార్యాలయం లో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల లక్ష్మీనారాయణ దూలం నటరాజ్ లను ఘనంగా సన్మానించారు.సంఘం బలోపేతానికి జిల్లాల కార్యవర్గ సభ్యులు ప్రతీరోజు కొంత సమయం కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను గుర్తించి సంఘం లో చేర్పించాలని, పేద పద్మశాలి లను, పేద పద్మశాలి విద్యార్థులకు, పేద చేనేత కార్మికులను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం అందించాలని, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు తిరందాస్ యాదగిరి తెలిపారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఉద్యోగులను, ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగులను, ఉత్తమ విద్యార్థులు గా ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారిని సంఘం తరఫున సన్మానించుకోవాలని, ప్రతీ నెల 500 రూపాయల చేనేత వస్త్రములు కొనుగోలు చేసి, వారం లో రెండు రోజులు చేనేత వస్త్రములు ధరించాలని ఈసందర్భంగా తెలిపారు.
ఈకార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర సంస్థాగత అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరందాస్ యాదగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎనగాండ్ల రాహుల్ కుమార్, కోశాధికారి ఆలె బాలకృష్ణ, ఆర్గనైజేషనల్ సెక్రటరీ సిరందాస్ యాదగిరెందర్, ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, ఆడెపు మల్లిఖార్జున్, బొద్దుల గంగయ్య ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్ లు పాల్గొన్నారు.

## మహిళలు స్వీయ రక్షణ పై దృష్టి సారించాలి

- జే. వో. జీ. ఏ అధ్యక్షురాలు డా. పద్మిని



చర్చ, జగిత్యాల: శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి ఎంత పెరిగినా అదే స్థాయి లో మహిళలపై సాంకేతిక వేధింపులు పెరిగాయని వీటి నుంచి రక్షణ పై ప్రతి మహిళ అవగాహనా పెంచుకోవాల్సిన ఉందని జగిత్యాల అబ్ స్టేట్రిక్ ఆండ్ గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డా. పద్మిని అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సాంకేతిక రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అనే అంశంపై అక్కడి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెరిగిన అభివృద్ధి తో ఒక కంప్యూటర్ సెల్ ఫోన్ రూపంలో అరచేతిలోకి చేరిందన్నారు. ఇలా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందామని ఓవైపు సంతోషిస్తూ ఉంటే అదే స్థాయి లో అదే సెల్ ఫోన్ వేదికగా మహిళలపై వేధింపులు పెరిగాయన్నారు. ఇంటర్ నెట్ వేదికగా అందులోని సోషల్ మీడియా, వాట్సాప్, పేస్ బుక్, ట్విట్టర్ ల వంటి యాప్స్ ద్వారా మహిళలపై వాయి లెన్స్ పెరుగుతోందన్నారు. వాటి భారీ నుంచి మహిళలు ఎలా రక్షించు కోవాలి, వాటి భారీన పడకుండా ఎలా జాగ్రత్త లు తీసుకోవాలి, ఎలా స్వీయ నియంత్రణ పాటించాలనే అంశాలపై అవగాహనా కల్పించడమే తమ అసోసియేషన్ లక్ష్యమని డా. పద్మిని పేర్కొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతంలో పులి సంచారం

- నిర్ధారించాల్సిన అటవీ శాఖ అధికారులు



**చర్చ, జగిత్యాల:** మంచిర్యాల జిల్లా కవ్వాల్ అభయారణ్యం నుంచి మాయమైన ఓ పులి గోదావరి పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించిన అటవీ శాఖ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిసింది. కవ్వా ల్ అడవి నుంచి మాయమైన పెద్ద పులి అడుగులను అనుసరించి వెళ్లిన అటవీ శాఖ అధికారులకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో పులి అడుగులను గుర్తించినట్లు సమాచారం. జన్నారం పరిసర ప్రాంతాల వరకు పులి అడుగులు ఉన్నట్టు గుర్తించిన అటవీశాఖ అధికారులు పులి సంచరిస్తున్న దారిపై నిర్ధారణ కు వచ్చినట్లు సమాచారం.నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల జిల్లా పరిధిలోని గోదావరి నది తీరంలో పులి సంచారం కొనసాగుతున్నట్టు గుర్తించి అటవీశాఖ అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్టు సమాచారం. పులి గోదావరి నది తీరంలో, బీర్పూర్ ధర్మపురి, రాయికల్ మండల పరిధిలోని నది తీరం దాటి జగిత్యాల జిల్లా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్టు అటవీ శాఖ యంత్రాంగం ముందస్తుగా జిల్లా పోలీసులను అప్రమత్తం చేసినట్టు సమాచారం. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు ఆయా మండలాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్టు తెలిసింది. పులి సంచారం పై పూర్తి స్థాయిలో అటవీ శాఖ అధికారుల ఆఫీషియల్ ప్రకటన విడుదల కావాల్సి ఉందని తెలిసింది.

## యువతిని మోసం చేసిన కేసులో వ్యక్తికి పది సంవత్సరాల జైలు శిక్ష



**చర్చ, కొత్తగూడెం లీగల్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, యువతీని మోసం చేసిన కేసులో వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం గుండాల గ్రామం యువతి 2023 నవంబర్ 16 న తన ఫిర్యాదు లో అదే గ్రామానికి చెందిన జవ్వాజి జోషి కిరణ్ తనను ప్రేమిస్తున్నానని నమ్మించి మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడని తదుపరి తనకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకో గా ప్రెగ్నెన్సీ వచ్చినదని తనను పెళ్లి చేసుకోమనగా నిరాకరించాడని పెద్దమనుషుల పంచాయతీ పెట్టించగా తాను నేరం అంగీకరించి,నేను చేసింది వాస్తవమే కాని పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తున్నా, అని బూతులు తిట్టిచు, నీ దిక్కున చోట చెప్పుకో తనను చంపేస్తానని బెదిరించగా గుండాల పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుటి సబ్ ఇన్స్పెక్టర్ క రాజశేఖర్ కేసు నమోదు చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ ఎల్ రవీందర్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో పదిమంది సాక్షులను విచారించారు. కాస్ట్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య కోర్టు లైసెన్ ఆఫీసర్ ఇన్ వీరబాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి మహమ్మద్ మహమూద్ పాష లు సహకరించారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి సర్పంచ్ బరిలో





**చర్చ,గోదావరిఖని:**పుట్టిన ఊరిపై మమకారం ప్రతి ఒక్కరికి ఉంటుంది.అదే మమకారం కొందరిని ప్రభుత్వ ఉద్యోగాలు వదిలేలా...మరి కొందరిని విదేశాల్లో స్థిరపడిన. ఉన్నత విద్యావంతులు విదేశాలను వదిలేలా చేస్తుంది.అదే కోవలో ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు, ఇంటి నుంచి కార్యాల యానికి క్యాబ్, సదుపాయం, లక్షల్లో జీతం వంటి విలాసమంతమైన జీవితాన్ని వదిలేసి స్థానిక సమరానికి సై అంటున్నాడు ఓ యువకుడు.
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టీటీఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఆంగోత్ రవికుమార్ సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదిలి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో కి దిగి ముందుకు కదులు తున్నాడు. ఛత్తీస్ గడ్ లోని రాయ్ పూర్ ఎన్ఐటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, పదేళ్లుగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసిన రవి కుమార్, ఉద్యోగం వదిలి సర్పంచ్ స్థానం కోసం నామినేషన్ దాఖలు చేశాడు.
ప్రజా సేవే ధ్యేయంగా తీసుకున్న యువ నాయకుడు ఇప్పుడు గ్రామ రాజకీయాల్లో నూతన శక్తిగా మారుతున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిజె అబ్దుల్ కళాం ట్రస్టు ద్వారా ఇప్పటికే నిరుపేదలకు ఆర్థిక ,సామాజిక సేవతో పాటు,యువతీ,యువకులకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలి పాడు. తన స్వ గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా, వందశాతం అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తాన్నారు. గ్రామ అబివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలి పారు. ప్రజలు ఆశిర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి జిల్లాలో నే ఆదర్శంగా నిలుపుతామని రవికుమార్ పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవు- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**చర్చ, పాల్వంచ :**డిసెంబర్ 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పాల్వంచ మండలంలో కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో పాల్వంచ మండల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి పొత్తులు లేకుండా స్వతంత్రంగా పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు కాని, పార్టీ వ్యక్తులను ప్రచారంలో వాడుకుంటే కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొత్వాల హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసే పంచాయతీల్లో రెబెల్ అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటే వారిపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు.
ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసుమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, భాషబోయిన అశోక్, కీసర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన తెలంగాణ ప్రజల ఆరాధ్యులు, మహోన్నత నేత సోనియా గాంధీ



- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**చర్చ, పాల్వంచ :**4 కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ తెలంగాణా ప్రజల ఆరాధ్యులు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యూపిఏ మాజీ చైర్మన్, ఏఐసిసి అగ్ర నేత సోనియాగాంధీ జన్మది నం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు బర్త్ డే కేక్ ను కట్ చేసి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యూ పి ఏ చైర్మన్ గా ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన త్యాగశీలి సోనియాగాంధీ అని కొనియాడారు.సోనియా కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకి రెడ్డి మాజీ జెడ్పిటీసి యర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్ కలగట్ల నాగిరెడ్డి చాంద్ పాషా డిస్ నాగేశ్వరరావు సందు ప్రభాకర్ సోమ వెంకట రెడ్డి ఆడెపు చిన్న వెంకట రామయ్య మార్గం అంకయ్య అజ్మీర జగదీష్ ఇట్టబోయిన రాజశేఖర్ ఆడెపు దయాకర్ శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**చర్చ పాల్వంచ :**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం అవుతుందని పంచాయతీకి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం గావించారు. రంగాపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నూనావత్ జ్యోష్న ,కేశవాపురం సర్పంచ్ అభ్యర్థి అజ్మీర అంజలి పూనంబాయి, బసవతారక కాలనీ సర్పంచ్ అభ్యర్థి జరపల కాశమ్మలను విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన ఇంటింటి ప్రచారంలో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపుదల, సన్నబియ్యం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇందిరమ్మ పక్కా గృహాలు వంటి పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటుందన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి ఎర్రంశెట్టి ముత్తయ్య కొండం వెంకన్న గౌడ్ పైడిపల్లి మహేష్ బాలినేని నాగేశ్వరరావు ఉండేటి శాంతి వర్ధన్ గంధం నరసింహారావు అజ్మీర రమేష్ దేవా జర్పుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలవేదికలో పలు సమస్యల వెల్లువ



**చర్చ ప్రతినిధి :** కుకునూరు డివిజన్/వేలేరుపాడు డిసెంబర్ 9న ఏలూరు జిల్లా వేలేరుపాడు మండల తహసిల్దార్ ఆఫీస్ వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి నిర్వహించగా ( ప్రజావాణి) లో సిపిఐ ఎంఎల్ ప్రజా పంద ఏలూరు జిల్లా కమిటీ ప్రతినిధి బృందం, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని పాలలను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో పోలవరం నిర్వాసితులు, పెద వాగు ప్రాజెక్టు బాధిత రైతులు, గ్రామాల అభివృద్ధి కొరకు రోడ్లు, సాగునీరు, మంచినీరు, తదితర సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో అధికారంలో కి వచ్చి 16 నెలలు అయినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని,2022 కటీఫ్ తేదీగా పోలవరం ఆర్ అండ్ ఆర్ యువతకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వడానికి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇచ్చిన సర్కులర్ ప్రకారం, పూర్తిస్థాయిలో ముంపుకు గురవుతున్న కుక్కునూరు వేలేరుపాడు ముంపు మండలాల్లో కూడా అమలు చేయాలని అన్నారు. వేలేరుపాడు, కుకునూరు, పోల వరం మండ లాలలో వేలాది మంది యువతకు ఆరెండర్ ప్యాకేజీ ఇవ్వాలని, 2024 జూలైలో తెగిపోయిన పెద వాగు ప్రాజెక్టు గండి నిర్మాణం పూర్తి చేయాలని, మేడేపల్లి నుండి వేలేరుపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణం, మేడేపల్లి రామవరం, కుకునూరు గ్రామ పంచాయతీల గ్రామాల రైతుల భూరికా ర్డులను వెబ్సైట్ మూసి వేశారని, మూసి వేసిన వెబ్ ల్యాండ్ తెరవాలని, ఆర్ అండ్ బి రోడ్డు నుండి విప్పల గుంపు వరకు బిటి రోడ్డు , ఆర్ అండ్ బి రోడ్డు నుండి రామవరం జీడి గుంపు రెడ్డిగూడెం వరకు బీటిరోడ్డు నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఊట గుంపు వరకు బీటి రోడ్డు నిర్మాణం, వసంతవాడ నుండి సోందే వారి గొల్లగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, భూదేవి పేట నుండి మల్లారం జిన్నెల గూడెం, చెరువు గొల్లగూడె, చాగరపల్లి వరకు వీటి రోడ్డు నిర్మాణం చేయాలని, మేడేపల్లి నుండి కమ్మరిగూడెం వరకు వీటి రోడ్ నిర్మాణం చేపట్టాలని మేడేపల్లి కమ్మరిగూడెం కోయ మాధవరం.. రామవరం గుండ్ల వాయి, వసంతవాడ వరకు శాశ్వత రక్షిత మంచినీటి పథకం ద్వారా పెద్దవాగు పక్కన ఉన్న గ్రామాలకు మంచినీరు ఇవ్వాలని అల్లూరు నగరు పంప్ హౌస్ నుండి పైపులైన్ ద్వారా మేడేపల్లి, రామవరం గ్రామపంచాయతీల గ్రామాల భూములకు సాగునూరు ఇవ్వాలని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజుకు వినతిపత్రం అందజేసిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు గడ్డల ముత్యాలరావు కట్టం వీరాస్వామి పోలవరం పార్టీ డివిజన్ కార్యదర్శి కట్ట ముత్యాలరావు, జంగారెడ్డిగూడెం పార్టీ డివిజన్ కార్యదర్శి సోయం చంద్రావు, మేడేపల్లి సర్పంచ్ కట్టడం రాంబాబు, తిరుమలపురం సర్పంచ్ సోడే విజయ, నార్లవరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని తదితరులు పాల్గొన్నారు.

## శిరిడి సాయి వృద్ధాశ్రమంను సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్




**చర్చ, కొత్తగూడెం :** సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన శిరిడి సాయి వృద్ధాశ్రమమును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం సందర్శించి, వృద్ధులకు గౌరవం మరియు చట్టపరమైన రక్షణ అవసరమని చెప్పారు. తల్లిదండ్రులు, వృద్ధ పౌరులను గౌరవించడం మరియు రక్షించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత మాత్రమే కాదు, చట్టపరమైన బాధ్యత కూడా అని పేర్కొన్నారు. 2007 తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం గురించి కూడా ప్రస్తావించారు. ఆశ్రమం నిర్వహణ పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, ఆశ్రమం నిర్వాహకులు రాఘవరావు, సీనియర్ సిటిజన్స్ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ కొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు నిరుపేద కుటుంబాల దేవాలయాలు



**చర్చ, కొత్తగూడెం :**జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత రెండు సంవత్సరాలుగా చదివి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ ట్రైబల్ డిపార్ట్మెంట్ భారీ లక్ష్మణ్ మంగళవారం గ్రంథాలయంలో సుమారు ఎనిమిది వేల విలువచేసే స్టాండ్ ఫ్యాన్లను తన కుటుంబ సభ్యుల (వైఫ్) చైతన్య ద్వారా గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయాలు నిరుపేద కుటుంబాలకి దేవాలయాల వంటివని గ్రంథాలయము తనకి జీవితాన్ని ఇచ్చిందని తనలాంటి నిరుపేద కుటుంబంలో చదివి ఇంత ఉద్యోగం సంపాదించడానికి గ్రంథపాలకురాలు ఎంతగానో సహాయ పడినారని తెలిపారు తనలాగా ఎంతోమంది ఆదర్శంగా నిలవాలని గ్రంథాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలను పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఉద్దేశించి వినయ విధేయతలు కలిగి చదువుకున్న ఏకాగ్రతతో చదివి ఒక లక్ష్యంగా ఎంచుకొని మంచి జాబ్ సంపాదించుకోవడం చాలా అదృష్టమని కష్టపడి చదివిన వారికి తప్పనిసరిగా ఉన్నత స్థానంలో ఉంటారని లక్ష్మణ్ ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల లక్ష్మణ్ వైఫ్ చైతన్య గ్రంథాలయ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-157,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-24,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-16,మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-590 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## చర్లను ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతా- ఎట్టి ఆమని



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎట్టి ఆమని తో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచార పాల్గొన్న బీజేపీ శ్రేణులు.అంబేద్కర్ నగర్. గణేష్ నగర్ సాలి బజార్ ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. తన ఎన్నికల గుర్తు ఫుట్ బాల్ పై తమ పవిత్ర మైన ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకొనే వాళ్ళను నమ్మవద్దని ఆమె అన్నారు. ఇప్పుడు దేశంలో బీజేపీ గాలి వీస్తున్నదని రాబోయేది తమ ప్రభుత్వమే అని తెలిపారు.పూటకో మాట మాట్లాడే వారిని ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు.నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా ఓటర్లు తనకు మద్దతుగా నిలబడాలని ఆమె కోరారు.అసలైన బీజేపీ వర్గాల కార్యకర్తల మద్దతు తనకే ఉందని బీజేపీ ఓట్లు చీలిపోయే ప్రసక్తే లేదన్నారు.తనకు వ్యతిరేకంగా నకలీలు ఎన్ని కుప్పిగింతలు వేసినా ఓట్లు రాలవన్నారు. గతంలో గెలిచిన వాళ్ళు స్వలాభం చూసుకొని చర్ల ను నిర్లక్ష్యం చేసారని.కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చర్ల పంచాయతీని రాష్ట్రం లోనే ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతానని ఆమె అన్నారు.గెలిచిన వెంటనే తాగునీటి సరఫరా.రోడ్లు డ్రైనేజీలు చేపడతామని అందరి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకొని పరిపాలనలో పారదర్శకత చూపిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గునూరి రమణ ఎంఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మచ్చా వీర్రాజు. మండల నాయకులు నూప రమేష్. ముత్తారపు శ్రీనివాస చారి. కుప్పా మాధవరావు. చుక్కా శివ. యర్రం లక్ష్మి నారాయణ.పర్సిక వినయ్ సరియం ధర్మ రాజు సంతపురి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు




**చర్చ :-బ్యూరో కరీంనగర్ :** అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నా రు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమా చారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధి కారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతా యుతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ కృష్ణ కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచిగా భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్



**చర్చ: హుస్నాబాద్:** వంగరాయపల్లి గ్రామ సర్పంచ్ గా భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్. సర్పంచ్ తో సహా 8 వార్డులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులుగ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి సహకరిస్తాఏకగ్రీవ సర్పంచ్ భూక్య రాజేశ్వరి హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామ సర్పంచ్ ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తులు గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రత్యర్థి అభ్యర్థి మౌనిక రమేష్ నాయక్ తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో రాజేశ్వరి ఎన్నిక ఏకగ్రీవంగా మారింది. గ్రామస్తులంతా కూర్చొని వార్డులను కూడా ఏకగ్రీవం చేసుకున్నారు.ఒకటో వార్డ్ నుంచి లావుడ్య జ్యోతి, రెండవ వార్డు బందేల శరత్, మూడవ వార్డు యశోద, నాలుగో వార్డు బోడ రమేష్ , ఐదవ వార్డు లావుడ్యరవీందర్, ఆరో వార్డు దుండగుల రాజు, ఏడవ వార్డు లావుడ్య రమ, ఎనిమిదవ వార్డు సాంకూరి సంగీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల హరీష్, అనుమాండ్ల శ్రీకాంత్ రెడ్డి, మండలం బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి, బోడ శ్రీనివాస్, బోడ మోహన్ నాయక్, గ్యామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
డిసెంబర్ 10, 2025



## లైంగిక వేధింపులు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన భరోసా బృందం




**చర్చ, కొత్తగూడెం :** భరోసా బృందం సైబర్ సెక్యూరిటీ వింగ్‌తో కలిసి మంగళవారం భద్రాద్రి కోతగూడెం జిల్లా సుజాత్‌నగర్‌లోని శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో లైంగిక వేధింపులు మరియు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ బి. అశోక్ కుమార్ చీఫ్ గెస్ట్‌గా, సైబర్ క్రైమ్ సీఐ ఎస్. జితేందర్, భరోసా ఇన్‌స్పెక్టర్ బి. రాము, భరోసా ఎస్ఐ సి హెచ్ అరుణ, భరోసా కోఆర్డినేటర్ వి. రేణుక గారు మరియు భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రస్తుతంలో జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు-వీడియోలు మార్పు చేయడం (మార్ఫింగ్), మహిళలు మరియు చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని సూచించారు. సైబర్ సెక్యూరిటీ సీఐ జితేందర్ గారు ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ప్రొఫైల్ మోసాలు మరియు డిజిటల్ వేదికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భరోసా ఇన్‌స్పెక్టర్ బి. రాము లైంగిక దాడులు మరియు వేధింపులకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అందించే సేవలను వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వలన సృష్టించబడే శారీరక, మానసిక మరియు సామాజిక ఆర్థిక సమస్యలను వివిధ ఉదాహరణలతో పిల్లలకు వివరించారు. భరోసా ఎస్ఐ సిహెచ్ అరుణ భరోసా కేంద్రం స్థాపన అవసరాన్ని, అందించే సేవలను మరియు పిల్లల రక్షణ కోసం అమలు చేసే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా యువత, మహిళలు సైబర్ వాతావరణంలో సురక్షితంగా ఉండేందుకు, జరిగే ఏవైనా వేధింపులను నిర్భయంగా ఆవిష్కరించి సహాయం పొందేందుకు అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యం.

## ఎన్నికల కోడ్ పై అవగాహన కార్యక్రమం



**చర్చ:- అశ్వారావుపేట :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో డిసెంబర్ 14 న జరగబోయే ఎన్నికలకు సంబంధించి పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎన్నికల కోడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ నిర్వహణాధికారి మాట్లాడుతూ అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి మాత్రమే ఖర్చులు చేయవలసిందిగా సూచించారు.

డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేటలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యే విధంగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, పోలింగ్ జరిగే రోజున అనుసరించవలసిన నియమాలు అలాగే ప్రజలందరూ కూడా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు

## కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

- గ్రామాల్లో సుడా చైర్మన్ సుడిగాలి పర్యటన
- గత బిఆర్ఎస్ సర్కార్ సర్పంచులను మోసం చేసింది
- నిధులు ఇవ్వకుండా, విధులు నిర్వర్తించకుండా అవమానించింది
- కాంగ్రెస్ సర్కార్ సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుంది..





**చర్చ :-బ్యూరో కరీంనగర్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గత బిఆరెస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరపున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూ యూ పి ఎస్ పృధ్వీరాజ్ నగర్ పాఠశాలను సందర్శించిన కమిషనర్ ఆఫీస్ స్టేట్ టీం ఓఎస్డీ సుధాకర్ రెడ్డి

**చర్చ, లక్ష్మీదేవిపల్లి మండలం :** గిరిజన సంక్షేమ శాఖ గౌరవ కమిషనర్ ఆఫీస్ స్టేట్ టీం ఓఎస్డీ శ్రీ సుధాకర్ రెడ్డి మంగళవారం ఏహెచ్ ఎస్ సర్వారం పే సెంటర్ పరిధిలోని టీ డబ్ల్యూ యూ పి ఎస్ పృధ్వీరాజ్ నగర్ పాఠశాలను సందర్శించి, పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. తరగతి వారీగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు గౌరవ ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు ప్రవేశపెట్టిన ఉద్దీపకం-2 వల్ల విద్యార్థుల విద్యా సామర్థ్యాలు గణనీయంగా పెరిగింది అని ప్రశంసించారు. అదేవిధంగా విద్యార్థుల క్రమశిక్షణ, ప్రదర్శన, నేర్పు, శ్రద్ధ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయుల బోధన విధానం %ఉ% కృషిని అభినందిస్తూ పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి మరింత అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ఎస్సిఆర్పి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ ఉపాధ్యాయులు రమేష్, కౌసల్య, జయదేవ్, సురేష్, నాగేంద్రమ్మ పాల్గొన్నారు



## "ఓటే భవితకు బాట" ఆడియో సీడీ విడుదల చేసిన కలెక్టర్

**చర్చ:-కరీంనగర్ :** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కంసాని ఉదయ ప్రకృతి ప్రకాష్ నిర్మించిన ఓటే భవితకు బాట ఆడియో సిడిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనదని, ప్రజల చేతిలో ఆయుధమైని అన్నారు. ఈ పాటలను రచించిన తెలంగాణ సాంస్కృతి సారధి పాటల రచయిత ప్రకృతి ప్రకాష్ ఆలపించిన కంసాని ఉదయ, ప్రకృతి ప్రకాష్ ను అభినందించారు.




## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి మాజీ ఎంపీపీ శ్రీరామ్మూర్తి


- ఎన్నికల హామీలు నెరవేర్చని కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు ఎందుకు ఓటెయ్యాలి
- ఉట్లపల్లి గ్రామ పంచాయతీలో మాజీ ఎంపీపీ మండల నాయకుల ప్రచారం



**చర్చ:- అశ్వారావుపేట :** గ్రామంలో అభివృద్ధి కేసీఆర్ పాలనలోనే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా తీయలేదు. ఉట్లపల్లి సర్పంచ్ అభ్యర్థి బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తెలగారెడ్డి గంగా భవాని గెలిపించాలి ఉట్లపల్లి గ్రామం అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎంపిపి కోరారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఒక్క ఎన్నికల హామీ కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని, కర్రుకాల్చి వాత పెట్టాలని అశ్వారావుపేట మండల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న గంగా భవాని ఎన్నికల ప్రచారం చేసిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్ వేసింది, ప్రతి మోరి కట్టింది, గ్రామపంచాతీ కార్యాలయం, శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, ఆరోగ్య కేంద్రాలు కట్టించింది కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ నేతలు రెండేళ్లలో ఏం చేసారు? తట్టెడు మట్టి తీసారా? అని అయన ప్రశ్నించారు. నోటికివచ్చినట్లు మాట్లాడతామంటే కుదరదు కేసీఆర్ చెప్పిన ప్రతిదీ బరాబర్ చేసారు. గులాబీ జెండా ప్రతి గ్రామానికి అండగా ఉందని అన్నారు. ప్రజలు ఆలోచించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, కాంగ్రెస్ బీజేపీలు ఏమి చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో రైతు బంధు, 24 కరెంట్ ఇచ్చామని, యూరియా బస్తాలకు పదేళ్లలో కొరత లేదని, రైతులు ఏనాడూ ఇబ్బంది పడలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఆడవాళ్లు కొట్టుకుంటున్నారని, రైతులు యూరియా బస్తాల కోసం నిలుచుంటున్నారని విమర్శించారు. రైతు చనిపోతే రైతు బీమా ఇచ్చి కేసీఆర్ ఆదుకున్నారని, రైతులు శ్రమించి పండించిన ప్రతి గింజ కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, కేసీఆర్ కల్యాణలక్ష్మి షాది ముబారక్ పధకాల కింద పెళ్లి చేసుకున్న ప్రతి ఆడపడుచుకి లక్ష 116 రూపాయలు ఇచ్చారని, న్యూట్రీషియన్ కిట్ ఇచ్చి, ఫ్రీగా డెలివరీ చేసి మగబిడ్డ అయితే రూ.12 వేలు, ఆడబిడ్డ అయితే రూ.13 వేలు అంబులెన్స్లో ఇంటివద్ద దించారని అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్ ఎందుకు ఇవ్వడం లేదని, తులం బంగారం ఏమైందని, ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నారని, ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ రూ. 4 వేల పింఛన్ వికలాంగులకు ఇచ్చారని, వృద్ధులకు రూ.500 పింఛన్ ఉంటె 4 వేలు చేసారని గుర్తు చేసారు. గంగాభవాని ఉట్లపల్లి గ్రామంలో ఎప్పుడు 24 గంటలు అందుబాటులో ఉంటారు మీ నోట్లో నాలుకలా ఉంటారు కష్టం వస్తె అందరం అండగా నిలబడతాం మోస పోతే గోస పడతాం అని కేసీఆర్ ఆనాడే చెప్పారని కనుక ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగా భవాని నీ గెలిపిస్తే ప్రతి ఒక్క హామి ముక్కు పిండి అమలు చేసేలా పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి, మండల నాయకులు కాసాని చంద్రమోహన్, అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్, కాటుకూరు వెంకటేశ్వర రావు, కోదూరి నాగు, వ్సర్పంచ్ అభ్యర్థి గంగా భవాని, ప్రభాకర్, నల్ల.సత్యనారాయణ, బ్రహ్మాజీ, ఎపుగంటి వీరబాబు, సింహాద్రి.వీర్రాజు, కొట్టే సోమరాజు, బీ.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు. ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రీసైడింగ్ అధికారులకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ లు, ఇతర సిబ్బంది సహకరించాలన్నారు. మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటర్లకు సకాలంలో పోలింగ్ స్లిప్స్ అందజేయాలన్నారు. మరో రెండు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కొన్ని గ్రీన్ పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం, పినపాక, చర్ల, కరకుగూడం మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 1,428 పోలింగ్ స్టేషన్లు, 1,713 మంది పోలింగ్ అధికారులు, 2,295 మంది సిబ్బంది నియమించారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తిచేసి, అవసరమైన అన్ని సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. భద్రాచలం సారపాక వంటి ప్రధాన పంచాయతీల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ నెల 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపును ప్రారంభించి సాయంత్రంలోపు ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, డిపిఓ సుధీర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమం




**చర్చ ప్రతినిధి : కుకునూరు డివిజన్ :** వేలేరుపాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమానికి హాజరైన ప్రజలు ప్రతి ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం..పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు.వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' జనవాణి ' కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వచ్చిన సమస్యలను ప్రత్యక్ష వేదికపై స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు, ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా కలుసుకుని వినిపించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి. బలరాజు మాట్లాడుతూ,

"ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ఎన్ డి ఏ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించాం అని తెలిపారు. జనవాణి కార్యక్రమం నిర్వహణపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,సమస్యను వినిపించడానికి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు అందుబాటులోకి వచ్చి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు సేవలు ప్రశంసనీయం అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు. రవికుమార్,వెలేరుపాడు మండల జనసేన అధ్యక్షులు గణేసుల. ఆదినారాయణ, బి జె పి వెలేరుపాడు మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి, జనసేన ప్రధాన కార్యదర్శి పోట్ల. మోహన్ దొర, దేవి రెడ్డి. సుధాకర్ రెడ్డి, పోడియం. తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల. క్రాంతి కుమార్, రాయల. రవికుమార్, మంచర్ల.సమ్మయ్య, సోడే. కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ.సురేష్, టిడిపి సీనియర్ నాయకులు చీమల.వెంకటేశ్వర్లు, యాళ్ల. శంకరం, కొర్రి.కౌశిక్, ఆనందరావు వివిధ శాఖల అధికారులు, పి 4 టీమ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

- పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్
- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు



**చర్చ:-బ్యూరో కరీంనగర్ :** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించనున్న మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు.

**మొదటి విడత ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నాం : జిల్లా కలెక్టర్**

కరీంనగర్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి సంసిద్ధతతో ఉన్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీసు శాఖ పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

మొదటి విడతలో గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (5 ) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ 5 మండలాల్లోని 92 గ్రామ పంచాయతీలకు గాను, మొత్తం 866 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు..

ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఏపీఓ (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఇతర అధికారులకు శిక్షణ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రిని సంబంధిత ఎంపీడీఓలకు ఇప్పటికే అందజేశామని అన్నారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే సిబ్బంది చివరి ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**సమావేశంలో పాల్గొన్న పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ**

ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సరిపడా భద్రత, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను కేటాయించామన్నారు.

ఎన్నికలు జరిగే 5 మండలాల్లో సమాచారం వేగంగా చేరవేసేందుకు వీలుగా, వైర్ లెస్ కమ్యూనికేషన్ కోసం అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేశామని, పూర్తి సంసిద్ధంగా ఉన్నామని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు తరాలుగా ప్రజాసేవలో ఉన్నాం

- నేను పక్కా లోకల్
- గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర మాది
- గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...
- ఇది కేవలం ర్యాలీ కాదు... గ్రామ ప్రజల గుండె చప్పుడు
- బిరోడ్ షో ప్రచారంలో
- కాకులమర్రి శ్రీలత -లక్ష్మణ్ బాబు







**చర్చ, ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 9: (ఏటూరు నాగారం)** :ప్రచారంలో చివరి రోజు లో భాగంగా ఏటూర్ నాగారం మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత–లక్ష్మణ్ బాబు ప్రజల అఖండ మద్దతు పట్ల ధన్యవాదాలు తెలిపారు. నేటి ఈ జనసందోహం మన ఏటూరు నాగారం చరిత్రలో నిలిచిపోతుందనీ అన్నారు. రోడ్ అంతా గులాబీ మయం అయిందంటూ అభిమానంతో తరలివచ్చిన గులాబీ సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూమా తాత గోపాల్ రావు, మా నాన్న చక్రధర్ రావు, సర్పంచిగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేశారనీ గ్రామంలో నిరుపేదల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించే చరిత్ర మాకు ఉంది అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా మేము ప్రజాసేవలో ఉంటాము మేము లోకల్ కానని అనే వాళ్లకు ఒకటే చెపుతున్నాం 7 తరాల చరిత్ర మాకు ఏటునాగారం గ్రామంతో అనుబంధం మాకు ఉందనీ గ్రామఅభివృద్ధిని కోరుకునే ప్రజల నిజమైన శక్తి మాపై ఉన్న ఈ ప్రేమ ప్రజల కళ్ళ ముందు కనిపిస్తుందని వేలాదిగా తరలివచ్చిన జనవాహినితో, మన ర్యాలీ ఒక చారిత్రక విజయం సాధిస్తుందనీ విశ్వాసం వ్యక్తం చేశారు. కాకులమర్రి శ్రీలత ని భారీ మెజారిటీతో గెలిపించండి మేము అభివృద్ధి అంటే ఏమిటో ఏటురూనాగారం గ్రామ ప్రజలకు చూపిస్తాం! అన్నారు.

**అవినీతి లేని గ్రామ పంచాయతీగా ఏటూరు నాగారాన్నితయారు చేస్తాం**

లంచగొండి అధికారులని తరిమి వేస్తాంలిప్రచారం చేస్తున్న సందర్భంగా ఎంతోమంది ప్రజలు మాకు ఇంటి నెంబర్ కావాలని చెబుతున్నారు. గ్రామ పంచాయతీకి వెళ్తే వేలకు వేలు డబ్బులు అడుగుతున్నారు అని ప్రజలు మాకు చెబుతూ వాపోతున్నారు కచ్చితంగా మేము కాకులమర్రి శ్రీలత సర్పంచ్ గా గెలవగానే మీరు పెట్టుకున్న దరఖాస్తులు పరిశీలించి ఎలాంటి లంచాలు లేకుండా మీ ఇంటి ఇంటికే కొరియర్లో పంపిస్తాం రాసి పెట్టుకోండి అన్నారు.

**యువతకు ఉపాధి కల్పిస్తాం**

గ్రామంలో ఉన్న యువకులకు కోసం ఉద్యోగాల కోసం ట్రైనింగ్ సెంటర్లు పెట్టి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మేము తీసుకుంటాం.

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం**

గ్రామాన్ని ఒక గంగాదేవి పల్లి లెక్క ఏటూరు నాగారం గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం సైడ్ కాలువలు వ్యవస్థని కరెంటు పోల్స్, సిసి రోడ్లు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను విధిగా నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉంటాం

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం**

ఈ అపూర్వ స్పందన మన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత–లక్ష్మణ్ బాబు పట్ల గ్రామ ప్రజలకు ఎంతటి నమ్మకం ఉందో తెలియజేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా, ప్రతి వీధి నుంచి, ప్రతి ఇంటి నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి, తమ 'ఓటు–విశ్వాసాన్ని' ముందే ప్రకటించారనీ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# కాల్పులు జరుపుతాం, బాంబు వేస్తాం
## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్





**హైదరాబాద్, డిసెంబర్ 9:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపుతోంది. ఒకేరోజు రెండు సార్లు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఎయిర్‌పోర్టు సిబ్బంది అప్రమత్తమయ్యారు. తమకు ఒక మిలియన్ ఇవ్వాలని గుర్తుతెలియని వ్యక్తులు డిమాండ్ చేస్తూ మెయిల్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే ఎయిర్‌పోర్టులోని జనాలపై కాల్పులు జరపడమే కాకుండా బాంబు వేస్తామని మెయిల్ చేశారు. అంతేకాకుండా అమెరికా వెళ్ళే విమానాన్ని హైజాక్ చేసి బెంగళూరులో కూల్చివేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి మెయిల్ వచ్చింది. బెదిరింపు వచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్ వివరాలను ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. మెయిల్ గుర్తించారు.కాగా.. ఈరోజు ఉదయం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. జాస్పర్ పకార్ట్ అనే (అమెరికా న్యూయార్క్) వ్యక్తి బాంబు బెదిరింపు మెయిల్ చేసినట్టు అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి అమెరికా వెళ్ళే విమానాల్లో బాంబు ఉందని విమానాలు టేకాఫ్ అయిన పది నిమిషాల్లో బాంబు పేలుస్తానంటూ బెదిరింపు మెయిల్ పెట్టాడు. బాంబు పేలకూడదు అంటే ఒక మిలియన్ డాలర్‌లు ఇవ్వాలని బెదిరింపులకు దిగాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఎయిర్ పోర్ట్ అధికారులు ఎయిర్ పోర్ట్‌లో అన్ని ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. అయితే రెండో సారి కూడా అలాంటి మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

# కడియం శ్రీహరి పదవిలో ఉండేది మూడు నెలలే



**లింగాల గణపురం :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై పార్టీ ఫిరాయింపుల వేటు మూడు నెలల్లోపు పడుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఇంకా మూడేళ్లు ఎమ్మెల్యేగా ఉంటానని, ఎంపీగా కడియం కావ్య ఉంటుందని కడియం కలలు కంటున్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించకపోతే తాను ఆ గ్రామాలకు నయా పైసా ఇవ్వనని ఓటర్లను కడియం బెదిరిస్తున్నాడని పల్లా ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులు ఏమైనా కడియం అబ్బ సొమ్ము అంటూ విరుచుకుపడ్డారు. కోన్ కిస్కా గొట్టం గాళ్ల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఖబర్దార్ కడియం పిచ్చి వేషాలేస్తే బీఆర్ఎస్ ఉద్యమించి తాటతీస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సేవేలి సంపత్, చిట్ల జయశ్రీ, ఉపేందర్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలు ప్రతి ఒక్కరి బాధ్యత : సీపీ సునీల్ దత్



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 09 :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, రాజకీయ నాయకుల బాధ్యత ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట సర్కిల్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ మండలంకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 14న మండలంలోని గ్రామ పంచాయతీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రచార కార్యక్రమాలు ముగించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున, ఎన్నికల అధికారుల తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతు ందన్నారు. గ్రామంలో ఎలాంటి అలజడులు, గొడవలకు తావిపోవద్దని, వ్యక్తిగత వివాదాలకు చోటు ఇవ్వరాదన్నారు. ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎన్నికల అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. 5 వేల లోపు ఓటర్లు కలిగిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1,50,000, వార్డు అభ్యర్థి రూ.30 వేల లోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై ప్రత్యేకంగా షాడో టీంలు పసిగడుతున్నాయన్నారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చే బాధ్యత ఎన్నికల అధికారులే చూసుకుంటారని, రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకోవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని తద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు.ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వొచ్చన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎట్టి పరిస్థితిలో ర్యాలీలు, డీజేలకు అనుమతి ఉండబోదన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు, పరాజయం పాలైన అభ్యర్థులను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే జీవితాంతం వెంటాడుతాయని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీ పీ సీ (ఏ ఆర్) విజయ్ కుమార్, శిక్షణ కలెక్టర్ అపూర్వ, తాసీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సిఐలు ముష్కరాజ్, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి



**హనుమకొండ రస్తా, డిసెంబర్ 8:** బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి పోస్టర్లను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలోగానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్‌లలో జరిగిన బహిరంగ సభలోగానీ సీఎం రేవంత్‌రెడ్డిగానీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆ మాటే మాట్లాడడం లేదన్నారు. బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం విచారణ వాయిదా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 09:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రిసెట్ చేయ్యాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇంతకీ ఏం జరిగిందంటే.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది.

# గెలుపు డిసైడ్ వార్ వన్ సైడ్

- వరాల జల్లులతో సర్పంచ్ అభ్యర్థి
- ఆనందంతో తడిసిన అంబేద్కర్ నగర్ వాసులు
- భారీ విజయన్ని అందజేస్తాం అంటున్న గ్రామస్తులు





**చర్చ నందతండా :** చుంచుపల్లి మండలం నందతండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో భాగంగా అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవకు మొదటి పీట వేసే పార్టీ. మహిళలకు ఉచిత బస్సులు, ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యం భోజనం, ఇందిరమ్మ ఇల్లు, త్వరలోనే రాజీవ్ యువ వికాస్ యోజన లోన్లు కూడా అందుతాయని తెలిపారు. పంచాయతీల అభివ ృద్ధితో పాటు మానవ సంబంధాలు కూడా చాలా ముఖ్యమైనవని అన్నారు. శుభకార్యాలకు స్త్రీలకు పట్టుచీరలు, పురుషులకు పట్టు వస్త్రాలు, అశుభ కార్యాలు జరిగినప్పుడు కుటుంబానికి 5000 రూపాయలు ఇస్తానని, గెలిచిన మొదటి నెలలోనే 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తానని, ప్రతి సమస్యను ఇంటి పెద్దగా భావించి పరిష్కరిస్తానని అజ్మీరా మంగీలాల్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అందరికీ ఎమ్మెల్యే అని ఒక్క పార్టీకి మాత్రమే కాదని, రాష్ట్రంలో ఉన్నది మన ప్రభుత్వమే. అభివ ృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని నిధుల సమీకరణలో జాప్యం జరిగిన సొంత ఖర్చుతో పంచాయితీ స్థలాన్ని కొనుగోలు చేసి పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని, రాబోయే ఐదు సంవత్సరాలలో కేవలం అభివ ృద్ధికి మాత్రమే పెద్ద పీట వేస్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా నన్ను గెలిపించండని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ డిపిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ నాయకురాలు విజయబాయి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు చిన్ని, మండల నాయకులు అంతోటి పాల్, జిఎం ఆనందరావు, జెట్టి మోహన్, మెల్లం పురుషోత్తం, శ్రీను, నాగరాజు, అబ్దుల్, గ్రామస్తులు తోకల రాజు, అంతోటి రాజు, తంబళ్ల, గడ్డం మాధవరావు, సిరిమల్ల కుమారస్వామి, గడిదేసి చిరంజీవి, గడ్డం చిన్నస్వామి తదితరులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయడమే గాక సర్పంచ్ విజయాన్ని ఖరారు చేశారు.

# తెలంగాణలో స్కూళ్లకు 6 రోజులపాటు సెలవు




**హైదరాబాద్:** సాధారణంగా స్కూల్ విద్యార్థులు ఎప్పుడు హాలిడేస్ వస్తాయా.. ఎలా ఎంజాయ్ చేయాలా అని తెగ ఎదురు చూస్తుంటారు. ఎప్పుడూ చదువులో మునిగిపోయే విద్యార్థులకు హాలిడేస్ ఎంతో రిలాక్స్ ఇస్తుంటాయి. వారాంతపు సెలవులు, పండగలు, ఇతర సెలవులతో ఒత్తిడి తగ్గి సరదాగా గడిపే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో ఆటలు ఆడటం, కొత్త విషయాలు తెలుసుకోవడం, కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లే ఛాన్స్ ఉంటుంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు.ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంనిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంతో చంద్రబాబు ఫస్ట్



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు పదే పదే వల్లిస్తున్న సంపద సృష్టి అనేది ఓ అభూత కల్పన అని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంలో ఆయన ముందుంటారని విమర్శించారు.మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. వైఎస్ జగన్ హయాంలో ఏపీ జీడీపీ వేగంగా పెరిగి సంపద సృష్టిస్తే దానిని చంద్రబాబు ప్రభుత్వం వాడుకుంటుందని ఆరోపించారు. మూలధన పెట్టుబడి ఎవరి హయాంలో ఎక్కువ ఉందో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు.చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని లక్షా 91 వేల కోట్ల ఆస్తులను తాకట్టు పెట్టి 9 వేల కోట్లు అప్పు తెచ్చారని పేర్కొన్నారు. 18 నెలల కాలంలో 2 లక్షల 66 వేల 516 కోట్లు అప్పు తీసుకొచ్చి డబ్బు ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు.ప్రజల రక్తాన్ని తాగుతూ అప్పులు చేస్తున్నారని, దేశానికి ధాన్యగారంగా పేరున్న ఆంధ్రప్రదేశ్‌ను భ్రష్టుపట్టించారని పేర్నినాని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# మెగా బ్రదర్‌కు దోఖా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చంద్రబాబు చెప్పి ఏడాది పూర్తి



**అమరావతి:**మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి అందని ద్రాక్షలాగే మారిపోయింది. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించి.. ఇవాల్టికి ఏడాది పూర్తయ్యింది. కానీ దీనిపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం గమనార్హం. సరిగ్గా ఏడాది క్రితం అంటే.. 09-12-2024న టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు , సాన సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ కూటమి అభ్యర్థులుగా ప్రకటించారు. ఇక జనసేన నుంచి నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ విడుదల చేసి ఏడాది అవుతున్నప్పటికీ.. నాగబాబు మంత్రి పదవి మాత్రం ఆచరణలోకి రాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. వైసీపీని ఓడించేందుకు మిగిలిన ప్రధాన పార్టీలన్నింటినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చారు. ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చారు. ఈ క్రమంలో జనసేన పార్టీలో నాగబాబు కీలకంగా వ్యవహరించారు. తమ్ముడి సక్సెస్ కోసం ఎన్నో త్యాగాలను చేశాడు. 2024 ఎన్నికల్లో నరసాపురం నుంచి నాగబాబు పోటీ చేయాలని అనుకున్నాడు. కానీ కూటమి పొత్తు నేపథ్యంలో ఆ సీటును వదిలేసుకున్నాడు. అనకాపల్లి నుంచి పోటీ చేయాలని భావించినప్పటికీ.. చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ కోసం త్యాగం చేయాల్సి వచ్చింది. ఇక ఎమ్మెల్యేగా పోటీ చేద్దామని అనుకున్నా అది కుదరలేదు. దీంతో రాజ్యసభకు పంపించాలని పవన్ కల్యాణ్ అనుకున్నారు. కానీ అది కూడా కుదరలేదు.

# జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థగా ఏపీ : మంత్రి అనగాని




**అమరావతి, డిసెంబర్ 09:** జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నామని తెలిపారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ శాఖలో సమస్యలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7, 600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని ఈ సందర్భంగా మంత్రి అనగాని సోదాహరణగా వివరించారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆదేశించారని ఆయన గుర్తు చేసుకున్నారు.

# తిరుపతిలో దారుణం పాలిటెక్నిక్ విద్యార్థిని పై ర్యాపిడో ఆటో డ్రైవర్ అత్యాచారం

**తిరుపతి:**పాలిటెక్నిక్ విద్యార్థినితో పరిచయం పెంచుకున్న ర్యాపిడో డ్రైవర్.. ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులకు కూడా దిగాడు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిలోని ఎస్వీ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని ప్రైవేటు హాస్టల్‌లో ఉంటుంది. అక్కడి నుంచి మరో హాస్టల్‌కు మారుతున్ సమయంలో ర్యాపిడోలో ఆటోను బుక్ చేసుకుంది. అప్పుడు ర్యాపిడో ఆటో డ్రైవర్ సాయికుమార్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో ఫోన్ నంబర్ తీసుకున్న సాయికుమార్ తరచూ విద్యార్థినికి కాల్ చేసేవాడు. ఏదైనా సాయం కావాలంటే చెప్పు చేస్తానని కూడా చెప్పేవాడు. ఈ క్రమంలో విద్యార్థినికి ఒకసారి డబ్బులు అవసరం పడటంతో ర్యాపిడో డ్రైవర్ సాయికుమార్‌ను అడిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు విద్యార్థిని మైనర్ కావడంతో నిందితుడిపై ఫోక్సో యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# పరకామణి కేసు హైకోర్టుకు సీఐడీ మరో నివేదిక




**అమరావతి, డిసెంబర్ 9:** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది. అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరువుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను రేపటి (బుధవారం) హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్?తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్?గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.

# 2047 నాటికి నెంబర్ 1కు ఇండియా, ఇండియన్స్



**అమరావతి, డిసెంబర్ 9:** వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బీజేపీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. (మంగళవారం) ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు.ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సీఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్%-%2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశ దిశ మార్చిందన్నారు. తనకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉందని.. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారని తెలిపారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదన్నారు.ప్రజలకు పనికొచ్చే పనులు ఏం చెప్పినా చేస్తారని.. పాలసీల రూపకల్పన గురించి చాలా త్వరగా నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. టెలీ కమ్యూనికేషన్ రంగం, విమానయాన రంగంలో సంస్కరణలకు నాంది పలికారన్నారు. సుపరిపాలన ఏ విధంగా ఉండాలో ఎన్టీఆర్, వాజ్ పేయిను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ కూడా విశిష్టమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని... పట్టుదల, అనునిత్యం మంచి చేయాలనే ఆలోచనతో ఉండేవారని ముఖ్యమంత్రి అన్నారు. నాడు అణు పరీక్షలు అయినా, నేడు సింధూర్ అయినా... నాడు చతుర్భుజి అయినా నేడు సాగరమాల అయినా అవి ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దేశాన్ని 2047కు నెంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారన్నారు. 2047 నాటికి ఇండియా, ఇండియన్స్ నెంబర్ స్థానానికి వెళ్తారని ధీమా వ్యక్తం చేశారు. వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని... 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' కార్యక్రమాన్ని విజయంతం చేయాలని నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగే. ఫేజ్ వైజ్ కాదు



**అమరావతి, డిసెంబర్ 9:** అమరావతిలో లే అవుట్ రోడ్‌లు అన్ని ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయని... అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. (మంగళవారం) రాజధానిలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో డ్రైనేజ్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు.అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామన్నారు. లంక భూములు, అసైన్డ్ భూముల్ని సమీకరణకు తీసుకున్న వారి సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్లాట్ లు ఉన్న 11, 8 జోన్ల లో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.66వేల ప్లాట్స్‌లో 7వేల ప్లాట్స్ మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్‌ను రోజుకు 30 నుంచి 60 మంది చేసుకుంటున్నారని చెప్పారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ప్లాట్స్‌లో కుటుంబ సభ్యుల సమస్యలు ఉన్నవి ఉన్నా యన్నారు. విదేశాల్లో ఉన్న వాటితో పాటు ఇతరత్రా రిజిస్ట్రేషన్‌లు రోజుకు వెయ్యి చేసేలా అధికారులను అందుబాటులో పెట్టామన్నారు. రైతులు ముందుకొచ్చి ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి కోరారు. 11, 8 జోన్‌లలో పనులు తొందరలోనే ప్రారంభిం చినున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగ్ అనుకున్నా మని.... ఫేజ్ వైజ్ కాదని మంత్రి నారాయణ పేర్కొన్నారు.కాగా.. రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ.. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను పరిశీలించారు. మంతి నారాయణతో పాటు ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, ఇంజినీర్లు పర్యటనలో పాల్గొన్నారు.

# అమెరికా టూర్‌లో లోకేష్ బిజీ ఓప్స్ ర్యాంప్ సీఈవోతో కీలక చర్చలు



**అమరావతి/శాన్ ఫ్రాన్సిస్కో, డిసెంబర్ 9:** అమెరికా పర్యటనలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు.ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో లు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ స్పందిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిర్ణీత సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు.మీ ప్రతిపాదనలు పరిశీలిస్తాం: అరుణ్ కుమార్తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, , రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీ



**అమరావతి:**ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాస పాత్రుడైతే, సిసలైన విశ్వాస ఘాతకుడు నరేంద్ర మోదీ అని విమర్శించారు. దేశ మొదటి ప్రధానిపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమర యోధులను, దేశ చరిత్రను తీవ్రంగా అవమానించినట్లే అని పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బకొడుతునట్లే అని స్పష్టం చేశారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మత విద్వేషాలను రెచ్చగొట్టినట్లే అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు శిక్ష భరించిన నెహ్రూ మీద.. సిద్ధించిన స్వాతంత్ర్యంలో 12 ఏళ్లుగా పదవిలో ఉంటూ రాజభోగం అనుభవిస్తున్న మోదీ మాట్లాడడం సిగ్గుచేటు అని వైఎస్ షర్మిల విమర్శించారు. మోదీ మాటలు దెయ్యాలు వేదాలు వర్ణించడంతో సమానమని అన్నారు. బ్రిటీష్ పాలన అంతానికి జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పూర్వీకులు ఎక్కడ అని ప్రశ్నించారు. మత ఛాందస వాదులు ఏనాడైనా వందేమాతరం ఉచ్చరించారా అని నిలదీశారు. కనీసం ఎప్పుడైనా జాతీయ పతాకానికి సెల్యూట్ కొట్టిందా అని ప్రశ్నించారు. 2002 వరకు కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జెండా ఎగిరిందా అని అడిగారు.బెంగాల్ ఎన్నికల కోసం ప్రజల మధ్య మరోసారి విభజన తెచ్చేందుకు, విచ్ఛిన్నకర శక్తులను ఉసిగొల్పేందుకు జాతీయ గీతాన్ని వాడుకుంటున్నారని వైఎస్ షర్మిల ఆరోపించా రు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తున్నారని అన్నారు. వ్యవస్థల మీద బీజేపీ అజమాయిషీ చర్చ రాకుండా నెహ్రూజీని దోషిగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. విభజించు పాలించు సిద్ధాంతాలను మళ్లీ ఆచరి స్తున్న మోదీ మరో అభినవ బ్రిటీషర్ అని వ్యాఖ్యానించారు. జాతీయగీతాన్ని, వందేమాతర స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టంచేశారు.

# బీఎల్ఓలను బెదిరించడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం- అరాచకానికి దారితీస్తుందని వ్యాఖ్య

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) 2.0లో భాగంగా పనిచేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ), ఇతర అధికారులు, బంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో బెదిరింపులకు గురవుతుండడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి కేసులను తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. లేకుంటే 'ఇది అరాచకానికి దారితీస్తుంది' అని వ్యాఖ్యానించింది.వాస్తవానికి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ 2.0కు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించడం లేదు. దీనిని తీవ్రంగా పరిగణించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పోల్ ప్యానల్‌కు సూచించింది."ఎస్ఐఆర్‌కు సహకరించకపోవడం, బీఎల్ఓల పనికి ఆటంకాలు కలిగించడం, బెదిరించడం లాంటి ఘటనలను మా దృష్టికి తీసుకురండి. మేము వారికి తగిన ఉత్తర్వులు జారీ చేస్తాం" అని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీకి ధర్మాసనం చెప్పింది.పోలీసులను వాడతాం! రాకేశ్ ద్వివేదీ తన వాదనలు వినిపిస్తూ, 'పరిస్థితి మరింత తీవ్రమైతే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని పోలీసులను తమ డిప్యుటేషన్ కిందకు తీసుకురావడం తప్ప ఈసీకి మరో మార్గం లేదని' అన్నారు. అయితే 'ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే



వరకు పోలీసులను ఈసీ తన అధికార పరిధిలోకి తీసుకోలేదని' జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు.దీనితో 'ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, ఇతర అధికారులను బెదిరింపులకు గురిచేసినప్పుడు, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎలక్షన్ కమిషన్‌కు అన్ని రాజ్యాంగ అధికారాలు ఉన్నాయని' రాకేశ్ ద్వివేది అన్నారు. 'ఎలాగైనా పరిస్థితులను చక్కదిద్దండి లేకపోతే అది అరాచకానికి దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్య' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.ఇక బంగాల్‌లో తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లే బీఎల్?ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే వాదనను రాకేశ్ ద్వివేదీ తోసిపుచ్చారు. బీఎల్ఓలు ఒత్తిడికి గురవుతున్నారనే ప్రశ్నే లేదని పేర్కొన్నారు. ఎందుకంటే బీఎల్ఓలు రోజుకు 6 లేదా 7 ఇళ్లను, 30 నుంచి 35 మంది ఓటర్ల వివరాలను మాత్రమే తీసుకుంటారని చెప్పారు.దీనితో "బీఎల్?ఓలు చేసేది డెస్క్? పని కాదు. వాళ్లు ఇంటింటికీ వెళ్లి, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నింపాల్సి ఉంటుంది. ఆపై దానిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పైకి కనిపించేంత సులభమైన పనికాదు" అని జస్టిస్ బాగ్చి అన్నారు.ఇక పిటిషనర్ సనాతని సంసద్, ఇతరుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వి.గిరి తన వాదనలు వినిపిస్తూ, ఎస్ఐఆర్ పని చేస్తున్న బీఎల్?ఓలను, ఇతర అధికారులను హింసిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని రక్షించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు

ఎంత పెద్ద విమానయాన సంస్థ అయినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదన్నారు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు. ఇండిగో సంక్షోభంపై లోక్‌సభలో మాట్లాడిన ఆయన, దీనికి ఇండిగో బాధ్యత వహించాలని చెప్పారు. సేవలు క్రమంగా సాధారణస్థితికి చేరుతున్నాయని లోక్‌సభకు వెల్లడించారు. రద్దయిన విమానాలకు సంబంధించిన రిఫండ్, లగేజీ విషయాలతో పాటు ఎయిర్‌పోర్టుల్లో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు."రోస్టరింగ్ అంశంపై ఇండిగోలో సమస్య తలెత్తింది. ఇండిగో సాఫ్ట్‌వేర్ సమస్యపై విచారణకు ఆదేశించాం. ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు. ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి. జవాబుదారీగా వ్యహరించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. ఎంత పెద్ద సంస్థ అయినా, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు.పైలట్ల కొరత నివారించేందుకు శాస్త్రీయంగా రివైజ్డ్ ఫ్లైట్ టైమ్ లిమిటేషన్ అమలు చేశాం. ప్రయాణికుల భద్రతకు ఈ సంస్కరణలు తప్పనిసరి. వీటిపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం బలమైన, పోటీతత్వ విమానయాన పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని నిశ్చయించుకుంది. అంతకుముందు సంబంధిత భాగస్వాములను సంప్రదించిన తర్వాత డీజీసీఏ దశలవారీగా ఆ ప్రణాళికను అమలుచేసింది. ఈ నిబంధనను అమలు చేసేందుకు ఇండిగో సమ్మతి తెలిపింది. శీతాకాల షెడ్యూల్ సన్నద్ధతను నిర్ధారించింది. కానీ



అంతర్గత రోస్టరింగ్ అంతరాయాల కారణంగా పెద్దసంఖ్యలో సర్వీసులను రద్దుచేయటం వల్ల వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పౌర విమానయాన శాఖ సూచన మేరకు డీజీసీఎం దర్యాప్తునకు ఆదేశించింది. ఇండిగో సీఈవో, సీవోవోలకు షోకాజు నోటీసులు ఇచ్చాం. విమానాల షెడ్యూల్‌ను మార్చాలని, సిబ్బందిని పెంచాలని, ప్రయాణికుల సేవలు మెరుగుపర్చాలని, ఆలస్యం చేయకుండా విమానాల రాకపోకలను సాధారణస్థితి తేవాలని సూచించాం. "

**– కె.రామ్మోహన్‌నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి**

'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్‌ోర్టుల్లో సాధారణ పరిస్థితులు'ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు లోక్‌సభలో చెప్పారు. "ఇండిగోలో తలెత్తిన సంక్షోభం వేగంగా సాధారణ పరిస్థితికి చేరుకుంటుంది. డిసెంబర్? 5న కేవలం 706 ఇండిగో విమాన సర్వీసులు నడవగా, సోమవారం దాదాపు 1,800 విమాన సర్వీసులను నడిపింది. ప్రస్తుత ఇండిగో సంక్షోభం క్రమంగా సాధారణ స్థితికి వస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్?పోర్టుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి." అని అన్నారు.ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోతవందల సంఖ్యలో సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్–ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోత విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, అధిక ఫ్రీక్వెన్సీ ఉన్న మార్గాల్లో సర్వీసులను తగ్గించినట్లు తెలిపింది. సవరించిన విమానాల షెడ్యూల్‌ను బుధవారం సాయంత్రం 5గంటలకల్లా సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ప్రస్తుతం ఇండిగో ఎయిర్‌లైన్స్ 2వేల 2వందల సర్వీసులను నడుపుతోంది.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే మా పౌరులను వేధించరని చైనా హామీ ఇవ్వాలి

**అరుణాచల్ ప్రదేశ్ :**అంశంపై భారత్ వైఖరిని విదేశాంగ మంత్రిత్వ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే అని విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. భారత్? పౌరులను వేధించబోమని చైనా భరోసా కల్పించాలని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ మహిళను షాంఘై ఎయిర్ పోర్టులో అధికారులు ఇబ్బంది పెట్టిన ఘటన గురించి ప్రస్తావిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'మేం చాలా సార్లు చెప్పాం. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది. ఇందులో ఎటువంటి జోక్యం కోరుకోవడం లేదు. ఇటీవల షాంఘై విమానాశ్రయ జరిగిన ఘటనపై మేం పూర్తిగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. చైనా అధికారులు భారత పౌరులను ఎంపిక చేసి లక్ష్యంగా చేసుకోవడం, అన్యాయంగా నిర్బంధించడం, వేధించడం జరగకుండా హామీ ఇవ్వాలి. అంతర్జాతీయ విమాన ప్రయాణ నిబంధనలను చైనా గౌరవించాలి. చైనా వెళ్లే లేదా అక్కడ ప్రయాణించే భారత పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని జైస్వాల్ సూచించారు.నవంబర్ 21న మా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనాలోని షాంఘైలో దిగిన తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ ఉంటడం చూసిన ఇమిగ్రేషన్ అధికారులు ఈ పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని





ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించ లేదన్నారు. చివరికి బ్రిటన్‌లోని ఓ ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**యూకేకు మద్దతు ఇస్తాం : రణ్‌ధీర్ జైస్వాల్**

నిషేధిత సంస్థ బబ్ర్ ఖల్సాతో సంబంధం ఉన్న ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై ఆంక్షలు విధించాలన్న యూకే ప్రభుత్వ నిర్ణయాన్ని రణ్‌ధీర్ జైస్వార్ స్వాగతించారు. ఇది ఉగ్రవాదం, తీవ్రవాదంపై ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. అక్రమ ఆర్థిక ప్రవాహాలను, అంతర్జాతీయ నేర నెట్?వర్క్‌లను అరికట్టడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వ్యక్తులు భారత్?, యూకేకు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ముప్పు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో యూకేతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో జరుగుతన్న ఘర్షలపై స్పందించారు. సరిహద్దు ఘర్షణల్లో అఫ్గాన్ పౌరులు మరణించినట్లు వచ్చిన నివేదికలను చూసామని అన్నారు. పాక్ దాడులను తీవ్రంగా ఖండించారు.సమగ్రత, సార్వభౌమత్వం, స్వతంత్రతకు భారత్ మద్దతును పునరుద్ఘాటించారు.

# ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను ప్రభుత్వం అమలు చేస్తోంది

న్యూఢిల్లీ: రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్‌ఎస్‌ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు.ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. అందులో మొదటి ప్రశ్న.. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది..? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం



పునరుద్ధరిస్తుందా..? రెండో ప్రశ్న.. ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? మూడో ప్రశ్న.. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి..? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా..? ఈ మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని చెప్పారు.ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# మా రక్తంలో కన్నడ ఉంది ఆ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు



**బెంగళూరు:** 'మా రక్తంలో కన్నడ ఉంది.. అదే మా శ్వాస అని ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నడ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు' అని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప అన్నారు. పరిషత్ ప్రశ్నోత్తరాల వేళ చిదానందగౌడ ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుత విద్యాసంవత్సరంలో 900 ప్రభుత్వ పాఠశాలలను కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌ను ఉన్నతీకరిస్తున్నామని, రానున్న రోజుల్లో అన్ని గ్రామపంచాయతీల్లోనూ కర్ణాటక పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తామన్నారు. కన్నడ పాఠశాలలను మూసేసే ప్రసక్తే లేదన్నారు. బడ్జెట్‌లో 500 పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తామని ప్రకటించామని, అందుకు అనుగుణంగానే 309 పాఠశాలలు ప్రగతి దశలో ఉన్నాయన్నారు. 2.72 లక్షలమంది పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నారన్నారు. ఉపాధ్యాయులు లేని కారణంగా గెస్ట్ రూపంలో నియమించుకున్నామన్నారు. ప్రతి పబ్లిక్‌స్కూల్‌లో 1200 మంది విద్యార్థులకు అవసరమైన సౌలభ్యాలు ఉండేలా నిర్మిస్తామన్నారు. సభ్యులు జగదేవ్ గుత్తేదార్, కేశవ్‌ప్రసాద్‌లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్సుల కోసం రూ.111.88 కోట్లు విడుదల చేశామన్నారు. 44,525 పాఠశాలలకు గ్రాంట్లు విడుదల అయ్యాయన్నారు.

# టీవీకే అధినేత విజయ్ సభలో గన్ కలకలం



**తమిళనాడు:** తమిళ ఇండస్ట్రీలో స్టార్ హీరోలుగా ఒక వెలుగు వెలిగిన వాళ్లు తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తమదైన మార్క్ చాటుకున్నారు. వారి బాటలోనే నడుస్తూ స్టార్ హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించిన విషయం తెలిసిందే. ఇటీవల కరూర్‌లో తొక్కిసలాట జరిగిన తర్వాత, టీవీకే అధినేత విజయ్ (మంగళవారం) పుదుచ్చేరిలో తొలిసారిగా బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభా వేదిక వద్దకు ఓ వ్యక్తి తుపాకీతో రావడం గమనించిన పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వ్యక్తి పేరు డేవిడ్ అని, తమిళనాడు శివగంగై జిల్లా నివాసి అని తెలుస్తోంది. డేవిడ్ టీవీకే పార్టీ పుదుచ్చేరి జిల్లా కార్యదర్శి ప్రభు పర్సనల్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. మెటల్ డిటెక్టర్ గేట్ వద్ద రొటీన్ చెకప్ చేస్తున్న సమయంలో పోలీసులు తుపాకిని కనుగొన్నారు. అతన్ని కస్టడీలోకి తీసుకుని దీని వెనుక ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా అని విచారిస్తున్నారు.ఈ ఘటన తర్వాత పుదుచ్చేరి పోలీసు ఉన్నతాధికారులు అలర్ట్ అయ్యారు. విజయ్ నిర్వహించే సభా వేదిక వద్ద అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీనియర్ ఎస్పీ ఆర్.కలైవానన్ తెలిపారు. కాగా, పోలీసులు మొదట ఈ రోడ్ షోకి అనుమతి ఇవ్వలేదు. తర్వాత కఠిన షరతులతో అనుమతి లభించింది.


# 156 మిలియన్ల డాలర్ల అవినీ ఫైనాన్షియల్ కంపెనీ మాజీ మేనేజర్‌కు మరణశిక్ష అమలు

**బీజింగ్:** చైనాలో మాజీ బ్యాంక్ మేనేజర్‌కు మరణశిక్ష అమలు చేశారు. చైనా హురాంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లో జనరల్ మేనేజర్‌గా చేసిన బాయ్ తియాన్‌హుయికి ఇవాళ ఉదయం మరణశిక్ష అమలు చేశారు. మేనేజర్ పదవిలో ఉన్న సమయంలో తియన్‌హుయి సుమారు 156 మిలియన్ల డాలర్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ పిన్‌పింగ్ చాన్నాళ్ల నుంచి అవినీతి



వ్యక్తులను శిక్షిస్తున్నారు. హురాంగ్ సంస్థకు చెందిన మాజీ చైర్మెన్ లాయి జియామిన్‌కు కూడా అవినీతి కేసులో మరణశిక్ష అమలు చేశారు. అతను సుమారు 253 మిలియన్ల డాలర్ల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.హురాంగ్ కంపెనీకి చెందిన అనేక మంది ఎగ్జిక్యూటివ్స్ కూడా అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. తియాంజిన్ నెంబర్ 2 పీపుల్స్ కోర్టు ఆదేశాల ప్రకారం బాయ్‌కి మరణశిక్ష అమలు చేశారు. సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇవాళ తీర్పును అమలు చేశారు. బాయ్ వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మరణశిక్షను వ్యతిరేకిస్తూ దాఖలు చేసుకున్న అప్పీల్‌ను ఫిబ్రవరి 2024లో కొట్టిపారేశారు. 2014 నుంచి 2018 వరకు వివిధ హోదాల్లో బాయ్ పనిచేశారు.

# ఘోర అగ్నిప్రమాదం 20 మంది మృతి



**ఇండోనేషియా :** ఇండోనేషియా లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని జకర్తా లోని ఏడంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు మరణించారు. అనేక మంది గాయపడ్డారు.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. జపనీస్ డ్రోన్ సంస్థ టెర్రా డ్రోన్ కార్పొరేషన్ బిల్డింగ్‌లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తొలుత మొదటి అంతస్తులో మంటలు చెలరేగగా.. కాసేపటికే అవి భవనం మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 20 మంది మరణించినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసినట్లు చెప్పారు. భవనంలోని పలువురు కార్మికులు పై అంతస్తుకు చేరుకొని నిచ్చెనల సాయంతో తప్పించుకున్నట్లు సదరు అధికారులు వివరించారు. ప్రమాదానికి సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# శ్రీలంకతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్

**భారత మహిళల జట్టును ప్రకటించిన బీసీసీఐ**

**కెప్టెన్‌గా వ్యవహరించనున్న హర్మన్‌ప్రీత్ కౌర్**

**స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు**



శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) ప్రకటించింది. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించ నుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. నవంబర్ 2న జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది ఆటగాళ్ళు దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, తమను తాము రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు, శ్రీలంక జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్నందున జట్టు విరామం త్వరలో ముగుస్తుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన చాలా మంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. అయితే, అత్యంత ప్రముఖమైన పేరు స్మృతి మంధాన. మంధాన ఇటీవల తన వివాహాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. నవంబర్ 23న పలాష్ ముచ్చల్‌ను వివాహం చేసుకోవాల్సి ఉంది. కానీ ఆ రోజు అది వాయిదా పడింది. ఆపై రెండు వారాల తర్వాత, మంధాన తన వివాహాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా, ఈ పెద్ద వ్యక్తిగత ఎదురుదెబ్బ తర్వాత మంధాన వెంటనే మైదానంలోకి తిరిగి వస్తుందా లేదా విరామం తీసుకుంటుందా అనే దానిపై దృష్టి కేంద్రీకరించబడింది. అయితే, టీం ఇండియా వైస్-కెప్టెన్ తాను తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది. సిరీస్ వివరాలు: భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ డిసెంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 30న ముగుస్తుంది. వేదికలు: విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. జట్టు ఎంపిక: ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు. కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ జట్టులో చోటు దక్కించుకున్నారు. భారత మహిళల టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.



# మీడియాపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా..!



హార్దిక్ పాండ్యా గర్ల్‌ఫ్రెండ్ అయిన మహికా శర్మ.. ముంబై లోని భద్ర నుంచి..మెట్లు దిగుతూ బయటకు వస్తుండగా అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు.. అసౌకర్యంగా వీడియోలు తీశారు. ఆ వీడియోలు చూసిన.. హార్దిక్ చాలా బాధపడ్డారు. తాను కెమెరాలకు అలవాటు పడిపోయానని..కానీ ఓ మహిళను అలా అసభ్యంగా చిత్రీకరించడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హార్దిక్ తన అభిప్రాయాన్ని ఇంస్టాగ్రామ్.. ద్వారా పంచుకున్నారు. ప్రజల్లో ఉన్నవారిని మీడియా ప్రశ్నించడం. .ఫోటోలు తీయడం సహజమే అని చెప్పారు. కానీ లైమ్‌లైట్ కోసం ఒక మహిళ గౌరవాన్ని దెబ్బతీయడం.. తాను అస్సలు ఒప్పుకోనని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం.. వ్యక్తిగత స్పేస్.. ఉండాల్సిందేనని ఆయన గట్టిగా చెప్పారు. హార్దిక్..మహీకా ప్రేమను 2025 అక్టోబర్‌లో అధికారికంగా ప్రకటించారు. అంతకుముందే సోషల్ మీడియాలో వాళ్ల ట్రావెల్ ఫోటోలు, కామెంట్లు చూసి అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. తర్వాత హార్దిక్ తన పుట్టినరోజు ముందు బీచ్ ట్రిప్..పూజ ఫోటోలతో సంబంధాన్ని ఖరారు చేశారు. మహీకా శర్మ 24 ఏళ్ల.. యువ మోడల్. ఆమె యోగా ట్రైనర్‌గా కూడా పనిచేస్తోంది. ఫ్యాషన్ డిజైనర్లతో పని చేసింది. ఎకనామిక్స్, ఫైనాన్స్‌లో చదువుకుని డిగ్రీ కూడా పొందింది. వీరిద్దరి ప్రేమకు అభిమానులు సోషల్ మీడియాలో మంచి మద్దతు ఇస్తున్నారు. ఇటీవల మహీకా చేతికి పెద్ద ఉంగరం కనిపించడంతో నిశ్చితార్థం వార్తలు కూడా వినిపించాయి. అయితే తాను కేవలం ఆభరణాలు ఇష్టపడతానని ఆమె నవ్వుతూ ఆ వార్తలకు చెక్ పెట్టింది.

# పాండ్యా స్థానాన్ని ఎవరూ రీప్లేస్ చేయలేరు


**టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్**



దక్షిణాఫ్రికాతో జరగబోయే ముఖ్యమైన టీ20 అంతర్జాతీయ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పై భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హార్దిక్ జట్టులో 'ఇర్రీప్లేసబుల్' అంటే, ఎవరూ భర్తీ చేయలేని ఆటగాడు అని బంగర్ అభివర్ణించారు. వికెట్ల మధ్యలో వేగంగా పరుగులు చేయగల సామర్థ్యం, అలాగే నలుగురు ప్రధాన పేసర్లలో ఒకరిగా తన కోటా అయిన నాలుగు ఓవర్లను పూర్తి చేయగల సత్తా హార్దిక్‌కు ఉంది. ఈ ప్రత్యేకమైన సమతుల్యత కారణంగా భారత జట్టులో అతని స్థానం అత్యంత ముఖ్యమైనదని బంగర్ స్పష్టం చేశారు. సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "హార్దిక్ పాండ్యా బౌలింగ్, బ్యాటింగ్‌లలో జట్టుకు అందించే సమతుల్యత చాలా అద్భుతమైనది. అతను లోయర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగలడు, అదే సమయంలో నలుగురు పేసర్లలో ఒకరిగా నాలుగు ఓవర్లు వేయగలడు. ఈ కారణంగానే టీమిండియాలో అతని స్థానం అసాధారణమైనది, దానిని ఎవరూ భర్తీ చేయలేరు" అని తెలిపాడు. టీమిండియా రాబోయే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 కోసం సన్నాహాలు చేస్తున్న తరుణంలో, హార్దిక్ పాండ్యా పాత్ర మరింత కీలకంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అతను పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండి, బ్యాట్, బాల్‌తో రాణిస్తే, భారత్ జట్టుకు అది గొప్ప బలాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. దక్షిణాఫ్రికాతో జరిగే ఈ టీ20 సిరీస్.. హార్దిక్ పాండ్యా తన ఫామ్, ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి, జట్టులో తన 'ఇర్రీప్లేసబుల్' హోదాను మరోసారి నిలబెట్టుకోవడానికి ఒక మంచి వేదిక కానుంది

# నాకు ప్రశాంతత అంటే అది కాదు!

**• స్మృతి మంధాన ఆసక్తికర పోస్టు**



టీమ్‌ఇండియా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దు చేసుకున్న మరుసటిరోజే ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్టుకు ఆసక్తికరమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తోంది.పలాశ్ ముచ్చల్?తో వెడ్డింగ్ క్యాన్సిల్ చేసుకుంటున్నట్లు అదివారం ప్రకటన చేసిన మంధాన, మరుసటి రోజే సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసింది. అయితే ఈ పోస్ట్ ప్రమోషన్?కు సంబంధించింది. ఓ బ్రాండ్?ను ప్రమోట్ చేస్తున్న ఆమె ఎండార్స్?మెంట్?కు సంబంధించిన వీడియోను తన ఇన్?స్టాగ్రామ్? అకౌంట్?లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్?కు "నాకు ప్రశాంతత అంటే మౌనం కాదు, నియంత్రణ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆమె లైఫ్?లో ప్రస్తుత పరిస్థితిని ఉద్దేశించే ఇలా రాసిందంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అలాగే జరిగింది మర్చిపోయి, ముందుకు సాగుతూ కెరీర్?లో ఇంకెంతో సాధించాలంటూ కామెంట్ చేస్తున్నారు. అయితే మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్?తో తన వివాహం రద్దు చేసుకున్నట్లు రీసెంట్?గా మంధాన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యమని భావిస్తున్నా. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని నేను. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలిచేలా కృషి చేస్తా. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. ముందుకు సాగవలసిన సమయం ఇది" అని మంధాన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్?లో రాసుకొచ్చింది. "నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించు కున్నాను. ఆధారాల్లేని వదంతులను ఈజీగా నమ్మకూడదని కోరుతున్నా. ఇది నా జీవితంలో అత్యంత కష్టసమయం. ఆధారాల్లేని ఈ వదంతులు వ్యాప్తి చేసేముందు ముందు ఒక్కసారి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని బాధిస్తాయనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. నా ప్రతిష్ఠకు భంగం కలిగించే, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నాకు అండగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని పలాశ్ మచ్చల్ తన ఇన్?స్టా స్టోరీలో రాసుకొచ్చారు. కాగా, ఈ ఇద్దరి పెళ్లి గతనెల 23న జరగాల్సింది. కానీ, ఆ రోజు మంధాన తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చనువుగా చాటింగ్ చేశాడని ఆరోపిస్తూ కొన్ని స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి.

# ముగిసిన భారత్ బ్యాటింగ్.. సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే

కటక్‌లోని బారబతి వేదికగా భారత్, సౌతాఫ్రికా తొలి టీ20 మ్యాచ్ జరుగుతుంది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి.. 175 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో హార్దిక్ పాండ్యా(59) అర్ధ సెంచరీతో రాణించాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ 26, అక్షర్ పటేల్ 23 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగిడి ఎంగిడి మూడు వికెట్లు తీసి.. భారత్ ను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అలానే సిపంమ్లా రెండు, డొనొవన్ ఫెరియెరా ఒక వికెట్‌ను పడగొట్టారు.ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(4), అభిషేక్ శర్మ(17) స్వల్ప పరుగులకే ఔటయ్యారు. భారత్ 5 పరుగుల వద్ద గిల్ వికెట్ ను కోల్పోయింది. ఒక బౌండరీ కొట్టిన గిల్.. ఎంగిడి బౌలింగ్‌లో మార్కో యాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అలానే కెప్టెన్ సూర్య కుమార్ కూడా కేవలం 11 పరుగులే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో 17 పరుగులకే భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. మరోవైపు ఆచితూచి ఆడుతున్న.. తిలక్ వర్మతో కలిసి 23 బంతుల్లో 31 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.స్లోగా అయినా భారత్ స్కోర్ కదలుతుందని భావించి తరుణంలో 48 పరుగుల వద్ద అభిషేక్ శర్మ(17) సిపంమ్లా బౌలింగ్ లో ఔటయ్యాడు. తిలక్ వర్మ, అక్షర్ పటేల్ కాసేపు వికెట్లు పడకుండా ఆపారు. సౌతాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు రావడం నెమ్మదించింది. 78 పరుగుల వద్ద తిలక్ వర్మ కూడా ఔటయ్యాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్ వచ్చిన హార్దిక్ పాండ్యా(59బి) అర్ధ శతకంతో అజేయంగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. పాండ్యా మాత్రం మరోవైపు నుంచి పరుగులు రాబడుతున్నాడు.



# టీమిండియా కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. మంగళవారం కటక్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు సిద్ధమయ్యాయి. ఈ సిరీస్‌లో టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ 2026 కావాల్సిన కాంబినేషన్‌ను ఈ సిరీస్‌తో సెట్ చేసుకోవాలని సూచించాడు. ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే ఐదుగురి ఆటగాళ్లను తప్పకుండా తుది జట్టులో ఆడించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. 'శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి. కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు సన్నగిల్లాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించి సత్తా చాటిన సంజూకు జట్టులో చోటు లేని పరిస్థితి నెలకొంది. ఓపెనర్‌గా స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన గిల్ ఎంట్రీతో.. మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం ఉంది. ఈ సిరీస్ భారత బ్యాటర్ల పాత్రపై మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉంటుందని ఆశిస్తున్నా. భారత బ్యాటింగ్ లైనప్‌కు తగ్గట్లుగానే సౌతాఫ్రికా ఆడనుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ గెలవగల సత్తా సౌతాఫ్రికాకు ఉందో లేదో ఈ సిరీస్‌తో తేలనుంది. అందుకే ఈ సిరీస్ కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సౌతాఫ్రికా జట్టులో ప్రమాదకరమైన ఆటగాళ్లు ఎవరూ లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి బౌలర్లు ఆ జట్టులో కనిపించడం లేదు. భారత్‌కు కూడా ఇది కీలకమైన సిరీస్. టీమ్‌కాంబినేషన్‌ను ఎంచుకోవాలి. ఇప్పటికే చాలా ప్రయోగాలు చేశారు. టీ20 జట్టులో స్థిరత్వం కీలకం. అర్ష్‌దీప్ సింగ్‌ను టీ20 జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది కూడా తేల్చుకోవాలి. నా అభిప్రాయం ప్రకారం అతన్ని జట్టులో ఆడించాలి. వరుణ్, కుల్దీప్ యాదవ్ ఇద్దర్నీ ఆడించగలమో లేదో చూసుకోవాలి. మంచు ప్రభావం ఉంటే మూడో పేసర్‌ను తీసుకోవాలి. లేదంటే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు ఆడాలి. ఈ బౌలింగ్ దాడికి ప్రత్యర్థిని ఆలౌట్ చేయగల సామర్థ్యం ఉంది.

# కాలేజీ రోజుల్లో లెక్చరర్ తో ప్రేమలో పడ్డాను

## : రాశీ సింగ్



యంగ్ హీరోయిన్ రాశీ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. కాలేజీ రోజుల్లో తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడ్డానని, ఆయనే తన ఫస్ట్ క్రష్ అని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

రాశీ సింగ్ మాట్లాడుతూ, "కాలేజీలో మా లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను. ఆయన చూడటానికి చాలా యంగ్‌గా, అందంగా ఉండేవారు. చదువులో నాకు ఎంతో సహాయం చేసేవారు. వైవా సమయంలో నన్ను ప్రశ్నలు అడిగేవాడు కాదు. రూమ్‌లో సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఆయనే నా ఫస్ట్ లవ్. అయితే మా ప్రేమలో మేం ఎప్పుడూ హద్దులు దాటలేదు" అని తెలిపారు.ప్రస్తుతం ఆ లెక్చరర్‌కు వివాహం జరిగిందని, అయినా ఇప్పటికీ తనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రేమ విషయంపై రాశీ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆది సాయికుమార్ హీరోగా 2021లో వచ్చిన 'శశి' చిత్రంతో రాశీ సింగ్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'భూతద్దం భాస్కర్ నారాయణ', 'ప్రేమ్ కుమార్', 'ప్రసన్న వదనం' వంటి చిత్రాల్లో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# 'నరసింహ' సీక్వెల్‌పై చర్చలు జరుగుతున్నాయన్న రజనీకాంత్



సూపర్ స్టార్ రజినీకాంత్ తన అభిమానులకు ఓ అదిరిపోయే శుభవార్త చెప్పారు. తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పడయప్ప' (తెలుగులో 'నరసింహ') చిత్రానికి సీక్వెల్ రాబోతోందని సంకేతమిచ్చారు. ఈ సీక్వెల్ కోసం కథా చర్చలు జరుగుతున్నాయని, అంతా అనుకున్నట్లు జరిగితే అభిమానులకు మరోసారి పండగలాంటి సినిమా అందిస్తానని స్పష్టం చేశారు. డిసెంబర్ 12న తన 75వ పుట్టినరోజు సందర్భంగా 'పడయప్ప' సినిమాను రీ-రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ది రిటర్న్ ఆఫ్ పడయప్ప' పేరుతో విడుదల చేసిన ఓ వీడియోలో రజనీ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇటీవల '2.0', 'జైలర్ 2' వంటి సీక్వెల్స్ వస్తున్నాయి. అలాంటప్పుడు 'పడయప్ప'కు రెండో భాగం ఎందుకు చేయకూడదని అనిపించింది" అని ఆయన తెలిపారు."తొలి భాగంలో నీలాంబరి (రమ్యకృష్ణ) వచ్చే జన్మలోనైనా పగ తీర్చుకుంటానని చెబుతుంది. అందుకే 'నీలాంబరి - పడయప్ప 2' అనే టైటిల్‌తో కథపై చర్చిస్తున్నాం. సినిమా బాగా వస్తే, అభిమానులకు మరో పండగే" అని ఆయన వివరించారు. ఈ చిత్రానికి అసలు నిర్మాతను, కథ అందించింది కూడా తానేనని రజనీ ఈ వీడియోలో వెల్లడించారు.'పడయప్ప' అనే టైటిల్ కూడా తనే సూచించానని రజనీకాంత్ తెలిపారు. "నేను ఆ టైటిల్ చెప్పగానే దర్శకుడు కేఎస్ రవికుమార్ ఆశ్చర్యపోయారు. ఈ పదం పాతగా అనిపిస్తోందని అన్నారు. కానీ, ఆ టైటిల్‌లో ఒక వైబ్రేషన్ ఉందని చెప్పి ఒప్పించాను" అని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రకటనతో 'నరసింహ' సీక్వెల్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'అఖండ-2' వివాదానికి శుభం కార్డు.. ఈ నెల 12న విడుదల!



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ-2: తాండవం' సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి. నిర్మాణ సంస్థల మధ్య తలెత్తిన వివాదం కారణంగా ఈ నెల 5న నిలిచిపోయిన ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలోకి రానుండటంతో బాలయ్య అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 14 రీల్స్, ఈరోస్ సంస్థల మధ్య వున్న ఆర్థిక వివాదం కారణంగా ఈ సినిమా విడుదల ఆగిపోయిన సంగతి తెలిసిందే. అయితే, సోమవారం రాత్రి ఈ రెండు సంస్థల ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఇరువర్గాలు ఒక అంగీకారానికి రావడంతో వివాదం ముగిసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ఈరోజు ఉదయం 10:30 గంటలకు మద్రాస్ హైకోర్టుకు నివేదించి, సినిమా విడుదలకు అధికారిక అనుమతులు తీసుకోనున్నారు.వివాదం సద్దుమణగడంతో 'అఖండ-2' చిత్రాన్ని ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఒకరోజు ముందుగా అంటే ఈ నెల 11న ప్రీమియర్ షోలు ప్రదర్శించే అవకాశం కూడా ఉందని సమాచారం. న్యాయస్థానం నుంచి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే సినిమా ప్రమోషన్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఇది బాలయ్య అభిమానులకు నిజంగా గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

# ఎల్లలు దాటిన రామ్ చరణ్ క్రేజ్..

## ఇండియా వచ్చిన జపాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్‌కు జపాన్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయనపై ఉన్న అభిమానంతో కొందరు జపనీస్ ఫ్యాన్స్ ఏకంగా ఇండియాకే వచ్చారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్, ఈ విషయం తెలుసుకుని వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి సమయం గడిపారు.తనను చూసేందుకు ఎంతో దూరం నుంచి వచ్చిన అభిమానులను చరణ్ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. వారితో సరదాగా మాట్లాడటంతో పాటు ఫొటోలు కూడా దిగారు. అభిమానుల పట్ల ఆయన చూపిన ప్రేమ, గౌరవం, సింప్లిసిటీకి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. చరణ్ తీరుపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మరోవైపు రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం చిత్ర యూనిట్ త్వరలోనే ఢిల్లీకి వెళ్లనుంది.

# డాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో జాని మాస్టర్ భార్య విజయం



తెలుగు ఫిల్మ్ డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అర్ధాంగి సుమలత గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ఆమె తన సమీప ప్రత్యర్థి జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌పై 29 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అసోసియేషన్‌లోని పలువురు సీనియర్, ప్రముఖ డాన్స్ మాస్టర్లు జోసెఫ్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, సుమలత ఒంటరిగా పోటీ చేసి గెలవడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో మొత్తం 510 ఓట్లకు గాను 439 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపు అనంతరం సుమలతకు 228 ఓట్లు, జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌కు 199 ఓట్లు, మరో అభ్యర్థి చంద్రశేఖర్‌కు 11 ఓట్లు లభించాయి. దీంతో సుమలత అధ్యక్షురాలిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శేఖర్ మాస్టర్, భాను మాస్టర్, రఘు మాస్టర్ వంటి పలువురు ప్రముఖ కొరియోగ్రాఫర్లు జోసెఫ్‌కు బహిరంగంగా మద్దతు తెలిపారు. నటి సృష్టి వర్మ సైతం జోసెఫ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.
అయితే, డాన్సర్లలో ఎక్కువ మంది సుమలత వైపే మొగ్గు చూపారు. గతంలో తాను పోటీ చేస్తే అనవసర వివాదాలు, అడ్డంకులు సృష్టిస్తారనే ఉద్దేశంతో జానీ మాస్టర్ ఈసారి తన అర్ధాంగి సుమలతను అధ్యక్ష బరిలో నిలిపినట్లు ప్రచారం జరిగింది. సీనియర్లంతా ఒకవైపు ఉన్నా, ఎలాంటి గ్రూపుల మద్దతు లేకుండా సుమలత సాధించిన ఈ విజయం అసోసియేషన్‌లో కొత్త మార్పులకు సంకేతమని పలువురు భావిస్తున్నారు.

# ప్రపంచాన్ని చుట్టేయండి

## : స్ఫూర్తిదాయక సందేశంతో రష్మిక కొత్త ఫొటోలు



ప్రముఖ నటి రష్మిక మందన్న తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులకు తన తాజా ట్రిప్ విశేషాలను పంచుకున్నారు. అందమైన ఫోటోలతో పాటు జీవితంపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. తెల్లటి దుస్తులు ధరించి, తలలో తెల్లటి పువ్వు పెట్టుకున్న ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. "ప్రపంచాన్ని చుట్టేయండి. అన్వేషించండి. తప్పులు చేయండి, మిమ్మల్ని మీరు క్షమించుకోండి. ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. సంతోషంగా జీవించండి. మీ జీవితాన్ని, ఇతరులను, మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. దయతో ఉండండి" అంటూ తన ఫ్యాన్స్‌కు స్ఫూర్తినిచ్చారు.ఇటీవల రష్మిక నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రశంసలు కురిపించారు.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com